నేటి దినపత్రిక
సూర్య
గురువారం
8 ఫిబ్రవరి
2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల

# అమృతమూర్తికి అశ్రునివాళి



కీ॥శే॥ శ్రీ శిద్దా వెంకట సుబ్బారావు గారు
మరణం : 29-01-2024

మంచికి మారుపేరు, సహనశీలి, మానవత్వం,
మూర్తీభవించిన మహోన్నత వ్యక్తిగా చిరునవ్వుల
పలకరింపులతో అందరి హృదయాలలో
సుస్థిర స్థానం పొందిమాకు అదర్శంగా నిలిచిన
మీరు మా నుండి దూరమైన మీ మధురస్మృతులు
ప్రతిక్షణం మా మదిలో మెదులుతూనే ఉంటాయి.
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని
ఆ దేవుని ప్రార్థిస్తూ... మీ దివ్య ఆశీసులతో
మరియు మీ తీపి జ్ఞాపకాలతో...

**సోదరులు :**
శిద్దా వెంకటేశ్వరరావు, శిద్దా వెంకట క్రిష్ణారావు,
శిద్దా పాండురంగారావు, శిద్దా నాగేశ్వరరావు,
శిద్దా రాఘవరావు (రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు),
బొమ్మిశెట్టి వెంకట శ్రీనివాసరావు
కీ॥శే॥ శిద్ధా వెంకట్రావు గారి కుమారులు
శిద్దా వెంకటేశ్వరరావు, శిద్దా సూర్యప్రకాశరావు,
శిద్దా హనుమంతరావు

## శ్రీ వాసవి గ్రానైట్స్ - చీమకుర్తి

**వైకుంఠ సమారాధన:** తేది : 08-02-2024 గురువారం చీమకుర్తిలోని మా స్వగృహము నందు జరుగును.
కావున అందరూ పాల్గొనవలసినదిగా తెలియజేయడమైనది.

## హిందూ ధర్మ రక్షణ బాధ్యత మనందరిది



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: సమరసత సేవా ఫౌండేషన్ భట్టిప్రోలు మండల సమావేశం స్థానిక సాయికృష్ణ కళ్యాణ మండపంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పరియోజన ప్రముఖ్ పడమట వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడటం కోసం హిందూ ధర్మాన్ని నిలబెట్టడానికి హిందూ ధర్మ రక్షణ కోసం సమరసత సేవా ఫౌండేషన్ కృషి చేస్తున్నదన్నారు.హిందూ బంధువులు అందరూ కూడా ధర్మనిధి సభ్యులుగా చేరాలని తెలియజేశారు.ఈ నెలలో 6,20 తేదీ లలో ఏకాదశి నగర సంకీర్తనలు, మాఘ పౌర్ణమి 24 వ తేదీ దేవాలయాలలో సామూహిక హారతులు,10వ తేదీ సత్సంగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ధర్మనిధి కరపత్రాలు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ సభ్యులు క్రాప రవికుమార్,పొన్నపల్లి సత్యనారాయణ,బూర్లె అరుణ కుమారి,బొర్రా లక్ష్మీరాణి,ధర్మ ప్రచారక్ లు జంజనం హేమశంకరరావు,చింతల మురళీకృష్ణ,ఉప్పాల శ్రీనివాస రావు, జంపని శివదుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అందరిని కలుపుకుంటూ గెలుపు కోసం కృషి చేయాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తెలుగుదేశం జనసేన పార్టీ శ్రేణులు పనిచెయ్యాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శాసన సభ్యులు అనగాని సత్య ప్రసాద్ నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ కార్యకర్తలు నాయకులు సమన్వయంతో పార్టీని ప్రజలకు మరింత చెరువు చేయాలని సూచించారు. రానున్న ఎన్నికలే ప్రధాన అజెండాగా బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను ప్రతి ఇంటికి అందేలా చూడాలన్నారు. గ్రామాలలో సమన్వయంతో పనిచేస్తూ, ప్రతి ఒక్కరిని కలుపుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన ఆరు పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి గెలుపే లక్ష్యంగా అహర్నిశలు కష్టపడి శ్రమించాలన్నారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన మహా శక్తి పథకాలు మహిళల ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని వివరించారు. విజయమే అంతిమ లక్ష్యంగా పనిచేయాలని సూచించారు కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెన్షన్ దారులకు దుప్పట్లు పంపిణీ



కర్లపాలెం,మేజర్‌న్యూస్:మండల కేంద్రం కర్లపాలెం పంచాయతీలో కోన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయంలో 900 మంది పెన్షన్ దారులకు దుప్పట్లను శాసనసభ్యులు కోన రఘుపతి, ప్రముఖ రచయిత కోన వెంకట్ లు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నక్కా లలితకుమారి, ఎంపీపీ యారం వనజ ,మార్కెట్ కమిటీ చైర్మన్ డి.సీతారామిరెడ్డి,యల్లవుల ఏడుకొండలు ,అమీర్ బేగ్,తాజ్ ,ఎంపీటీసీ అసిఫ్ ,పి.సుబ్బారావు,ఇమ్రాన్ ,శంషీర్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు ఇంటివద్దె ఓటు వినియోగ సదుపాయ ఏర్పాటు: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: హెూమ్ ఓటింగ్ విధానం అమలులోకి తెచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామ ని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో ఆయన సమావేశం నిర్వహించారు. హెూమ్ ఓటింగ్ విధానం ప్రవేశ పెట్టడా నికి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు విడుదల చేసిం దని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఇందు కోసం అధికారులకు ప్రత్యేకంగా శిక్షణలు ఇస్తున్నామన్నారు. దివ్యాంగులు, 80 సంవత్సరాలు దాటిన వృద్ధులు తమ ఓటు హక్కు ఇంటి వద్దనే విని యోగించుకోవడానికి నూతన విధానం ఎంతో ఉపకరిస్తుందన్నారు. సవరణ ఓటర్ల జాబితా ఎన్నికల సమ యానికి సిద్ధం చేస్తామన్నారు. ఓటర్ల తుది జాబితా విడుదల చేసిన జనవరి 22వ తేదీ నుంచి ఇప్పటివరకు 13,855 దరఖా స్తులు వచ్చాయన్నారు. వీటన్ని టిని పరిశీలిస్తున్నామని ఆయన వివరించారు. జీవనోపాధి కొరకు తాత్కాలికంగా విదేశాలకు వెళ్లిన ఓటర్లను ఓవర్సీస్ ఓటర్లుగా నమోదు చేశామన్నారు. ఓవ ర్సీస్ ఓటర్లు పర్చూరు నియోజ కవర్గం లో 345 ఉన్నాయన్నారు. ఎన్ని కల నిర్వహణపై యంత్రాగానికి శిక్షణ ఇవ్వ డం కొరకు ప్రత్యేకంగా ఈవిఎం యంత్రాలను కేటాయిస్తామన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు అనుసరించి పుట్టిన ప్రాంతాల ఆధారంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు ఈఆర్ ఓ లు, ఏఈఆర్ఓలను మార్చినట్లు తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధికారులు విధుల్లోకి వచ్చారన్నారని, క్షేత్ర స్థాయిలో సమస్యలు ఏవైనా ఉంటే అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కృష్ణ కాంత్, బి.ఎస్.పి నాయకులు కె. కోటేశ్వరరావు, బిజెపి నాయకులు కె.వి రామకృష్ణ, సిపిఎం నాయకులు కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి.రవి, టిడిపి నాయకులు షేక్ గౌస్ బాషా, వైసిపి నాయకులు మాల్యాద్రి, పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల అక్రమ అరెస్టులు దుర్మార్గం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: న్యాయమైన కోర్కెల సాధన కొరకు చలో విజయవాడ కార్యక్రమాన్ని తలపెట్టిన ఆశా వర్కర్లను అక్రమంగా అరెస్టు చేయటం ప్రభుత్వ దుర్మార్గపు చర్యని సిఐటియు నాయకులు జి సుధాకర్ విమర్శించారు.బుధవారం వైద్యశాల పరిధిలోడ్యూటీ లు చేస్తున్న మండల పరిది లోని ఆశా వర్కర్లను భట్టిప్రోలు పోలీసు లు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ నేపథ్యంలో సిఐటి యు నాయకులు ఆశలతో కలసి మాట్లాడుతూ కనీస వేత నాలు చెల్లించాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను,ఆశాలుగా మార్పుచేయాలని,ప్రభుత్వ సెలవులు,మెడికల్ లీవ్స్,మెటర్నటి లీవ్స్ ,రూ 10లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్, ఇవ్వాలని, పనిభారాన్ని తగ్గించాలని, మొబైల్ వర్క్స్ శిక్షణ ఇవ్వాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పిలిపించిన ప్రతి సందర్భంలోనూ టిఎ,డిఎ లు ఇవ్వాలని,రిటైర్మెంట్ సౌకర్యం కల్పించాలని,డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 8వ తేదీన విజయవాడ ధర్నావాక్లో జరిగే రాష్ట్ర ధర్నా కార్యక్రమంలో ఆశావర్కర్స్ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఏపి ఆశావర్కర్స్ యూనియన్ రాష్ట్రకమిటీ (సిఐటియు) పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు నిర్బంధించడం తగదన్నారు.ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా డ్యూటీ నిర్వహిస్తున్న కార్యక్రమం వద్దకు పోలీసులు వచ్చి ఆశా వర్కర్లను అక్రమంగా పోలీస్ స్టేషన్ కు తరలించడాన్ని సిఐటియు మండల కార్యదర్శి జి సుధాకర్ సిపిఎం నాయకులు సత్యనారాయణ, మరియు ఎస్ఎఫ్ఐ నాయకులు పీ మనోజ్ కుమార్ ఖండించారు. అరెస్ట్ అయినవారిలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల నాయకులు నిర్మల,రమాదేవి,మండల పరిధిలోని ఆశా వర్కర్లున్నారు.

## టిట్కో గృహాలను లబ్ధిదారులు కేటాయించాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టణంలో అసంపూర్తిగా మిగిలి ఉన్న పనులను పూర్తి చేసి టిట్కో గృహాలను లబ్ధిదారు లకు అందించాలని పట్టణ ఆదర్శ వేదిక కన్వీనర్ యడ్లపల్లి కిషోర్ బాబు కోరారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రామ్ భూపాల్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ వివిధ షాపుల్లో గుమ్మస్తాలుగా పనిచేసుకుంటూ వారికి వచ్చే జీతాలతో డీడీలు రూపంలో ప్రభుత్వానికి చెల్లించారని ప్రస్తుతం గృహాలు రాక ఇటు వడ్డీలు కట్టలేక ఇంటి అద్దెలు కట్టలేక రోజు రోజుకి వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని జగనన్న కాలనీలో కూడా ఇల్లు రాక లబ్ధిదారులు లబోదిబోమంటున్నారని అధికారులు ఇప్పటికైనా గమనించి లబ్ధిదారులకు కేటాయించిన ఇళ్లను పూర్తిగా క్రమబద్ధీకరించి వారికి అందించాలని కిషోర్ కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆదర్శ వేదిక నాయకులు నటరాజ్ వర్మ, సాయి కృష్ణ మా చార్యులు, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి: యుటిఎఫ్



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఏ రాజకీయ పార్టీ అయినా రానున్న ఎన్నికల్లో ఓ పి ఎస్ ను అమలు చేస్తామని తమ మెనీ ఫోర్స్ లో పెట్టి హామీ ఇస్తారో ఆ రాజకీయ పార్టీకి తమ మద్దతు తెలిపి రానున్న ఎన్నికలలో ఆ పార్టీకి ఓటు వేస్తామని యు టి ఎఫ్ బాపట్ల జిల్లా అధ్యక్షులు జడ వినయ్ కుమార్ తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన నిజాంపట్నంలో యుటిఎఫ్ కార్యాలయంలో ఓట్ ఫర్ ఓ పి ఎస్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సిపిఎస్, జిపిఎస్, విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే రాజకీయ పార్టీ వారికే ఉద్యోగుల మద్దతు ఉంటుందన్నారు. పాత పెన్షన్ కోసం దశాబ్దాలుగా చేస్తున్న పోరాటాలనుప్రభుత్వాలు పెడచెవిన పెట్టాయన్నారు. ఇటీవల కాలంలో పాత పెన్షన్ పద్ధతి ఇస్తామన్న వారికే అనేక రాష్ట్రాలు గెలిచాయని వాస్తవాన్ని గుర్తించుకోవాలన్నారు. పాత పెన్షన్ సాధన కొరకు ఈ న్యాయమైన డిమాండ్ ను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లి వారి మద్దతు కూడగడతానికి యుటిఎఫ్ దశాలవారీగా పోరాటం చేస్తుందన్నారు. దీనిపై రాజకీయ పార్టీలు స్పందించి తమ నిర్ణయాన్ని వెల్లడించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్ బాపయ్య, మండల అధ్యక్షుడు రాజేష్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ గణేష్ రావు, సిపిఎస్ కన్వీనర్ వెంకటరమణ, కోశాదికారి నాగరాజు ,జిల్లా కౌన్సిలర్ డి.హరిబాబు ,రామకృష్ణ ,హుస్సేన్, ఉమామహేశ్వరరావు, సాంబయ్య ,కుమారు యెహెూను సుభాని ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సాంకేతిక పరిజ్ఞానం ప్రతినిత్యం అందిస్తాం: ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో రెండవ రోజు ట్రాక్టర్ మరియు వ్యవసాయ యంతరాల మరమ్మత్తులు, నిర్వహణపై నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం ఐ సి ఏ ఆర్ భారతీయ వ్యవసాయ, పరిశోధనా మండలి వారి సౌజన్యంతో ఎస్సీ ఎస్టీ షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ 2023-24 పథకం క్రింద శిక్షణ అసోసియేట్ డీన్ డాక్టర్ డిడి స్మిత్ ఆధ్వర్యంలో ముగింపు సభ నిర్వహించబడినది. ఈ సభలో స్మిత్ మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరలో వస్తున్న సాంకేతికను రైతులు అందిపించుకోవాలి అన్నారు. రైతులకు ప్రతినిత్యం మా యొక్క కళాశాల అందుబాటులో ఉంటూ పరిశ్రమల సాంకేతికతను రైతుల దృష్టికి తీసుకొచ్చే విధముగా వారధిలా వ్యవహరిస్తుందన్నారు యంత్రాలు మన్నికగా ఉండటానికి మరియు కాలపరిమితిని పెంచుకోవటానికి మరియు పెట్టుబడి ఖర్చు తగ్గించుకోవ టానికి యంత్రాలపై అవగాహన ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో హాజరైన రైతులకు మరియు గ్రామీణ యువతకు ధన్యవాదాలు తెలిపారు. ట్రాక్టర్ నుండి ట్రాక్టర్ లో ఉన్న సాంకేతికతలను గురించి తేజస్ 57 హెచ్పి ట్రాక్టర్ గురించి వివరించి ప్రదర్శించారు తరువాత జాన్డీర్ మెయింటెనెన్స్ వర్క్ షాప్ లో రైతులకు ఆయిల్ చేంజ్ ఫిల్టర్ క్లీనింగ్, ట్రాక్టర్లు అమర్చబడిన సెన్సార్లు గురించి వివరించారు. కంబైన్డ్ హార్వెస్టర్ మీద అవగాహన వాటి నిర్వహణ గురించి డాక్టర్ బి రాజ్ కిరణ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ చాలా చక్కగా వివరించారు గ్రామీణ యువతను కొందరిని జాన్డీర్ ట్రాక్టర్ తరఫున ఉద్యోగంలో చేర్చుకోవ డానికి ట్రాక్టర్ నడుపుటలో పరీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా ముగ్గురిని ఎంపిక చేశారు వారిని ట్రాక్టర్ డిమానుస్ట్రేటర్ గా సర్వీస్ డీలర్గా నియమిస్తామన్నారు ఈ కార్యక్రమంలో 30 మంది రైతులు మరియు గ్రామీణ యువత వివిధ ప్రాంతాల నుండి బాపట్ల నంది రాజు తోట, జములపాలెం గ్రామాల నుండి పాల్గొన్నారు. ఇటు వంటి కార్యక్రమాలు కళాశాలల వారు ఇంకా చాలా చేయాలని ఈ రెండు రోజుల కార్యక్రమంలో పాల్గొన్న రైతులు మాట్లాడుతూ జాన్డీర్ కంపెనీ వారు శక్తిమాన్ కంపెనీ వారు ఈ కళాశాల యాజమాన్యం సహకారంతో మాకు అవగాహన కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే మా ప్రాంతాల నుండి ముగ్గురు యువకులను నియమించుకున్నందుకు కళాశాల అసోసియేట్ డీన్, కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి జాన్ వెస్లీ, డాక్టర్ కె వి ఎస్ రామిరెడ్డి, డాక్టర్ బి హరిబాబు విద్యార్థులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.







# నా ప్రాణాలకు ముప్పు

## సీఎం జగన్‌పై షర్మిల సంచలన ఆరోపణలు

## ప్రత్యేక హోదా ఆంధ్ర రాష్ట్ర ప్రజల హక్కు

## ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్ షర్మిల

**అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి**

తన భద్రత విషయంలో ఏపీ సీఎం జగన్‌పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. ఏదో కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. తనకు సెక్యూరిటీ కల్పించకపోవడం అంటే తన చెడు కోరుకుంటున్నారనేగా అర్థం అని అన్నారు. బుధవారం బహిరంగ సభలో మాట్లాడిన వైఎస్ షర్మిల భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీరుపై తీవ్ర కామెంట్స్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో తాను తిరిగినప్పుడు తనకు భద్రత కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు షర్మిల. కానీ అందుకు విరుద్ధంగా భద్రతను తొలగిస్తున్నారని ఆరోపించారు. ఒక మహిళని అని కూడా చూడకుండా, ఒక పార్టీకి అధ్యక్షురాలిని అనే గౌరవం కూడా లేకుండా అవమానిస్తున్నారని ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. తనకు సెక్యూరిటీ కల్పించడం లేదంటే ప్రజాస్వామ్యంపై చిత్తశుద్ధి ఉందా? అని ప్రశ్నించారు. 'మీకు సెక్యూరిటీ, మీ పెద్ద కోటలో మీరు ఉంటే సరిపోతుందా?' అని సీఎం జగన్‌ను నేరుగా అటాక్ చేశారు. ప్రతిపక్షాలకు రక్షణ కల్పించాల్సిన అవసరం లేదా? అని ఫైర్ అయ్యారు. అంతేకాదు తనకు సెక్యూరిటీ కల్పించకపోవడం అంటే తన చెడు కోరుకుంటున్నారనేగా అర్థం అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రమాదం సంభవించడమే కాక, ప్రమాదం కల్పించే వారిలో కూడా మీవారు కూడా ఉంటారనేగా దాని అర్థం అంటూ సీఎం జగన్‌ను టార్గెట్ చేస్తూ వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు.

హైదరాబాదు నుండి ఇండిగో విమానంలో ఏపీసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, కెవిపి రామచంద్రరావు గన్నవరం విమానాశ్రయానికి చేరుకోగా ఎయిర్ పోర్టులో మాజీ మంత్రి రఘువీరారెడ్డి, సుంకర పద్మశ్రీ, నరహరిశెట్టి నరసింహారావు, కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికారు. ఎయిర్ పోర్టులో మీడియాతో వైఎస్ షర్మిల మాట్లడుతూ అసెంబ్లీ సమావేశంలో ఈసారైనా ప్రతిపక్షమైన పాలకపక్షమైన ఆంధ్ర రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయం గురించి ఆలోచించవలసిన పరిస్థితి ఉందన్నారు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబుకు ముఖ్యమంత్రి జగన్ కి లేఖల రూపంలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలు యొక్క హక్కుల తీర్మానం చేయాలని సూచించడం జరిగిందని తెలిపారు. ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు ఆంధ్ర రాష్ట్ర ప్రజల హక్కు అన్నారు. రాజధాని కల సాకారం చేసుకోవడానికి ఆంధ్ర రాష్ట్ర ప్రజల హక్కు కాబట్టి గత పది ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వం లో ఉన్నది బీజేపీ అయినా సరే ఒక్క సంవత్సరం కూడా ఆంధ్ర గురించి ఆలోచించలేదన్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత ఐదు సంవత్సరాలు చంద్రబాబు నాయుడు, ఐదు సంవత్సరాలు జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న ఏ ఒక్కరు రాష్ట్రం గురించి ఆలోచించలేదని విమర్శించారు. వాళ్ళ స్వలాభం కోసం ప్రజల ప్రయోజనాలు తాకట్టు పెట్టారని, ఈసారైనా సరే అసెంబ్లీ సమావేశంలో ఆంధ్ర రాష్ట్ర హక్కుల తీర్మానాన్ని ప్రజల కోసం పాస్ చేయాలని కోరారు. ఆంధ్ర కి ప్రత్యేక హోదా బిజెపి పార్టీ ఎందుకు ద్రోహం చేసిందో పోలవరం ఎందుకు దోహం చేసిందో వీటన్నిటి గురించి అసెంబ్లీలో చర్చలు జరిగి తీర్మానాన్ని రాష్ట్రపతికికి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని డిమాండ్ చేశారు. ఒకరేమో కుర్చీ ఎలా కాపాడుకోవాలని ఒకరేమో కుర్చీ ఎలా సంపాదించాలి అనే పనిలో ఉన్నారు. జగన్మోహన్ రెడ్డికి చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర ప్రజల గురించి ఆలోచించే పరిస్థితి లేదు. బిజెపి పొత్తు పార్టీలైన వైసిపి టిడిపి జనసేన పార్టీలను ఇంటికి పంపించాలని కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదిస్తేనే మనకు ప్రత్యేక హోదా సాధ్యమవుతుంది. కాంగ్రెస్ పార్టీ ఏపీ సీసీ అధ్యక్షురాలిని నేను రాష్ట్రంలో తిరిగే పరిస్థితి ఉంది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం నాకు భద్రత కల్పించాలి. కానీ అవేవీ పెట్టకుండా మహిళా అని చూడకుండా, కనీసం మేము అడిగినా కూడా మాకు సెక్యూరిటీ కల్పించడం లేదు అంటే మీకు ప్రజాస్వామ్యం గురించి చిత్తశుద్ధత ఉందా ప్రజాస్వామ్యం అని అసలు మీకు గుర్తుందా అని ప్రశ్నించారు. మీకు సెక్యూరిటీ ఉంటే సరిపోతుందా మిగతా వారికి మిగతా నాయకులకు ప్రజలకు భరోసా కల్పించవలసిన పరిస్థితి ప్రతిపక్షాలకు రక్షణ కల్పించవలసిన పరిస్థితి లేదా. అంటే మా చెడు కోరుకుంటున్నారనే కదా అర్థం. ఇదెక్కడి ప్రజాస్వామ్యం అని అన్నారు.





## ఎరిక్షన్‌బాబు సమక్షంలో వంద కుటుంబాలు తెదేపాలో చేరిక

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు సమక్షంలో వైసీపీని వీడి టిడిపిలోకి వంద వైసీపీ కుటుంబాలు బుధవారం చేరాయి. త్రిపురాంతకం మండలం గణపవరం గ్రామంలో 100 వైసిపి కుటుంబాలు వైసీపీని వీడి యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు సమక్షంలో టిడిపిలో చేరారు. ఎరిక్షన్ బాబు పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. వైసిపి ప్రభుత్వ విధానాలు నచ్చకనే తాము టిడిపిలో చేరినట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీతోనే తమ గ్రామ అభివృద్ధి అని తెలిపారు. ప్రతి కుటుంబానికి టిడిపి తరపున అండగా ఉంటామని గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు. కార్యక్రమంలో త్రిపురాంతకం మండల టిడిపి నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల్లో క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించే ఆహారాలు ఇవే

కేన్సర్ అని వింటేనే ప్రతి ఒక్కరికి వణుకు పుడుతుంది. క్యాన్సర్ పురుషులు, స్త్రీలలో సమానంగా సంభవిస్తుంది. కానీ రొమ్ము క్యాన్సర్‌తో సహా మహిళల్లో మాత్రమే వచ్చే కొన్ని క్యాన్సర్‌లు ఉన్నాయి. చాలా మంది మహిళలు రోజువారీ జీవితంలో హడావిడి కారణంగా తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. ఆహారం, జీవనశైలిలో మార్పులు క్యాన్సర్ల ప్రమాదాన్ని పెంచుతాయి. రోగనిరోధక శక్తి తగ్గడం వల్ల రొమ్ము క్యాన్సర్‌తో సహా క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా పెరుగుతుందని చెప్పారు. ఈ విధంగా, క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి తినవలసిన కొన్ని ఆహారాలను తెలుసుకుందాం.

ఆకు కూరలు ఈ జాబితాలో మొదటి స్థానంలో ఉన్నాయి. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే బచ్చలికూర వంటి ఆకు కూరలు తినడం వల్ల క్యాన్సర్ రిస్క్ తగ్గుతుంది మరియు రోగనిరోధక శక్తిని పెంచుతుంది. సిట్రస్ పండ్లు ఈ జాబితాలో రెండవ స్థానంలో ఉన్నాయి. విటమిన్ సీ మరియు ఇతర యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే నారింజ, కివీస్, బ్లూబెర్రీస్ మరియు స్ట్రాబెర్రీలను తినడం క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడానికి మరియు రోగనిరోధక శక్తిని పెంచడానికి కూడా సహాయపడుతుంది.గుమ్మడికాయ గింజలు జాబితాలో తదుపరి స్థానంలో ఉన్నాయి. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడే యాంటీఆక్సిడెంట్లు మరియు ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు కూడా ఉన్నాయి.

ఈ జాబితాలో పాల ఉత్పత్తులు నాల్గవ స్థానంలో ఉన్నాయి. అవి ప్రోటీన్‌లో పుష్కలంగా ఉంటాయి ఎముకల ఆరోగ్యాన్ని కాపాడటానికి మరియు మహిళల్లో క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. జాబితాలో చివరిది గింజలు మరియు డ్రై ఫ్రూట్స్. యాంటీ ఆక్సిడెంట్లు మరియు విటమిన్లు పుష్కలంగా ఉండే నట్స్ మరియు డ్రై ఫ్రూట్స్ ను రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల కూడా క్యాన్సర్ రిస్క్ తగ్గుతుంది. ఇందుకోసం బాదం, వాల్ నట్స్, ఆప్రికాట్, ఖర్జూరం మొదలైన వాటిని డైట్ లో చేర్చుకోవచ్చు.

### చెడు కొలెస్ట్రాల్‌ను కరిగించాలంటే..

శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరిగితే.. అది తీవ్రమైన రోగాలకు దారితీస్తుంది. కొంచెం కొలెస్ట్రాల్ ఉండటం వల్ల ఏం కాదు.. కానీ అది క్రమంగా ఎక్కువైతే.. ముందు బరువు పెరుగుతారు, ఆ తర్వాత.. గుండె చుట్టూ చెడు కొలెస్ట్రాల్ ఒక కవచం నిర్మించుకుంటుంది.. పైప్‌లైన్‌లో ఏదైనా అడ్డుపడితే.. నీటి సరఫరా కష్టం అవుతుంది.. అచ్చం అలానే.. గుండెకు రక్తం సరఫరా చేసే ధమనుల్లో.. ఈ చెడు కొలెస్ట్రాల్ అడ్డుపడటంతో.. హార్ట్‌కు రక్తం సరిగ్గా అందదు.. గుండె పని.. వచ్చే రక్తాన్ని పంపింగ్ చేస్తూ.. కిందకు మీదకు తిప్పడం.. ఈ మార్గంలో.. ఈ చెడు కొలెస్ట్రాల్ ఉండటం వల్ల హార్ట్‌కు పని ఎక్కువ అవుతుంది. చాలా కష్టపడాల్సి వస్తుంది. అలా కొన్నాళ్లు.. గుండె అలిసిపోయి.. ఆగిపోతుంది.. సీన్ కట్ చేస్తే.. హార్ట్ ఎటాక్.. చెడు కొలెస్ట్రాల్ అనే శత్రువు ఎంత పని చేస్తుందో మీకు ఇప్పుడు క్లియర్‌గా అర్థమయిందా.. అందుకే ఇది రానే కూడదు.. ఒకవేళ బాడీలో ఈ చెడు కొలెస్ట్రాల్ పెరిగితే.. దాన్ని కరిగించాలి. ఒకటి వ్యాయామం ద్వారా కొలెస్ట్రాల్‌ను తగ్గించువచ్చు, రెండు కొలెస్ట్రాల్‌ను తగ్గించే ఆహారాలు ఏంటో తెలుసుకుని అవి తినాలి. పైప్‌లైన్ క్లియర్ అవుతుంది.. కాలువకు ఎలాంటి అడ్డం లేకపోతే. పొలానికి నీరు ఎంత స్పీడ్‌గా పారుతుందో.. అలా మీ గుండె దాని పని అంత స్పీడ్‌గా చేసుకుంటుంది.

వోట్స్ ఈ జాబితాలో మొదటి స్థానంలో ఉన్నాయి. ఓట్స్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఓట్స్‌లో కాల్షియం, ప్రొటీన్, ఐరన్, జింక్, థయామిన్ మరియు విటమిన్ ఇ వంటి అనేక పోషకాలు ఉన్నాయి. యాంటీ ఆక్సిడెంట్లు మరియు పీచుపదార్థాలు అధికంగా ఉండటం వల్ల ఓట్స్‌ను రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. ఇవి గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడతాయి. కాబట్టి మీరు ప్రతిరోజూ ఉదయం ఓట్ మీల్ తినవచ్చు. ఈ జాబితాలో అవోకాడో రెండవ స్థానంలో ఉంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీఆక్సిడెంట్లు మరియు విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి. కొలెస్ట్రాల్ తగ్గడానికి రోజుకు ఒక అవకాడో తినడం మంచిది. జాబితాలో చివరిది నట్స్. విటమిన్లు మరియు ఆరోగ్యకరమైన కొవ్వులతో నిండిన గింజలను తినడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గుతుంది, రక్తపోటును నియంత్రించవచ్చు. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

## రాక్షస ప్రభుత్వాన్ని తరిమికొట్టాలి: అనగాని



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కొనసాగుతున్న రాక్షస పభుత్వాన్ని ప్రజలు తరిమికొట్టాలని రేపల్లె శాసన సభ్యులు అనగాని సత్యప్రసాద్ అన్నారు. బుధవారం రేపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో సమీక్ష సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. రాష్ట్రం రాక్షస పాలన నుండి విముక్తి పొందటానికి ఇంకా 59 రోజులు మాత్రమే ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ఆరు అంశాలతో కూడిన కరపత్రాలను ప్రతి ఇంటికి చేరే విధంగా నాయకులు కార్యకర్తలు పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలోతెదేపా నాయకులు మల్లాది రామకృష్ణ పి.కుమారస్వామి ఎం ఆర్ కె మూర్తి నాగుల పున్నారావు నాగుల నరేంద్ర కందుల వెంకటేశ్వరరావు దీవి శ్రీనివాసరావు ఉప్పాల సాంబ శివరావు పటాన్ మున్నా వేము సోమయ్య వీరంకి వెంకట శివ కాటూరి నాగేశ్వరావు షేక్ రాము ఉయ్యూరు శివకృష్ణ తాత సీతయ్య వి. శ్రీనివాసరావు లచ్చి రామారావుతదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై త్యాగరాజును కలిసిన ఎంపీపీ, జడ్పీటీసీ



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన టి.త్యాగరాజును యంపిపి దంతులూరి ప్రకాశం, జడ్పిటీసి సభ్యులు మడతల కస్తూరిరెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంధర్బంగా ఎస్సైకు పూలమాల వేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్సైను కలిసిన వారిలో వైస్ ఎంపీపీ తిరుపతయ్య, మాజీ ఎంపిటిసి సభ్యులు వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, ఏరువారి పల్లి సర్పంచ్ దమ్ము వెంకటయ్య, వాకమల్ల రాజశేఖర్ రెడ్డి, బాబు తదితరులు ఉన్నారు.

## రామతీర్థం జలాశయంలో ఘనంగా 'మీనోత్సవం'



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని దేవరపాలెం గ్రామంలోని రామతీర్థం రిజర్వాయర్ నందు మత్స్యశాఖ వారి ఆధ్వర్యంలో చేపపిల్లలు వదులు కార్యక్రమం (మీనోత్సవం) ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన పథకము క్రింది 1.60 లక్షల చేపపిల్లలను వదులుట జరిగినది. రామతీర్థం ఫిషెర్మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ సభ్యులకు మత్స్యకారులు జీవనోపాధి మెరుగుపరచుటకు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంకు ముఖ్య అతిథిలుగా చీమకుర్తి యంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు, చీమకుర్తి మున్సిపల్ చైర్మన్ గోపవరపు రాజ్యలక్ష్మి, పూర్ణచంద్రరావు, దేవరపాలెం పంచాయతి వైస్ సర్పంచ్ చిన్నపురెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ జడ్పిటిసి గంగిరెడ్డి ఓబుల్ రెడ్డి, వై.సి.పి మండల కన్వీనర్ ఏమిడి వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపిపి బూచేపల్లి నాగిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ సహాయ సంచాలకులు, ఉషా కిరణ్, మత్స్య అభివృద్ధి అధికారి డి.ఆషా, స్థానిక గ్రామ మత్స్య సహాయకుడు ఏడుకొండలు రెడ్డి, రామతీర్థం గిరిజన జాలర్ల సహకార సంఘ సభ్యులు మాజీ సెక్రటరీ శ్రీపాలపర్తి వెంకటరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జీవిఆర్ సంస్థ సేవలు అభినందనీయం



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ మనబడి నాడు -నేడు కార్యక్రమం కింద స్కూల్స్, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పించడం జరుగుచున్నదని, ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, దాతలు, వివిధ కార్పోరేట్ సంస్థలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అన్నారు. కొత్తపట్నం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ సమీకృత బాలికల వసతి గృహం నందు చదువుచున్న విద్యార్థినులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు జీవిఆర్ సంస్థ సహకారంతో 11.04 లక్షల రూపాయలతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను బుధవారం జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెద్ద మనస్సుతో సామాజిక బాధ్యతతో జివిర్ సంస్థ ముందుకు వచ్చి కొత్త పట్నం మండల కేంద్రంలో పేద పిల్లలు చదువుచున్న సాంఘిక సంక్షేమ సమీకృత బాలికల వసతి గృహంలో పిల్లలకు అవసరమైన మౌలి క సదుపాయాలు కొరకు 11.04 లక్షల రూపాయలు ఖర్చు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కలిగిస్తున్న సదుపాయాలను, అవకాశాలను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సమన్వయంతో వెళ్ళినప్పుడే మంచి ఫలితాలు సాధించవచ్చని అన్నారు. గత సంవత్సరం జరిగిన 10వ తరగతి పరీక్షల్లో ఈ వసతి గృహం విద్యార్థులు 100 శాతం ఉతీర్ణత సాధించడం అభినం దనీయమని, ఈ సంవత్సరం జరుగు 10వ తరగతి పరీక్షల్లో కూడా వంద శాతం ఉతీర్ణతో పాటు మంచి మార్కులతో జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో మంచి ప్రతిభ కనబరచాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా విద్యా ర్థులకు సూచించారు. జివిఆర్ సంస్థ మేనేజర్ బంగారయ్య మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో ఉంటున్న పిల్లలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో సహకారం అందిం చాలని సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు కోరగా, జీవిఆర్ సంస్థ వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. వసతి గృహంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేసిన జివిఆర్ సంస్థ మేనేజర్ బంగారయ్యను, వెంకటేశ్వర్లను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ శాలువతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మ నాయక్, తహసిల్దార్ సురేష్, ఎంపీడీవో ఫణి కుమార్ నాయక్, వసతి గృహం వార్డెన్ అరుణ కుమారి, టీచర్లు, వసతి గృహం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## త్వరగా ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలి



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు కింద మంజూరు చేసిన ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, అధికారులను ఆదేశించారు. బుధవారం కొత్తపట్నం మండలం అల్లూరు గ్రామ సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేసి, నవరత్నాలు - పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమంలో భాగంగా పేదలకు ఇచ్చిన ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, పలువురు లబ్ధిదారులతో మాట్లాడి వారికి ఇంటి పట్టా రిజిస్ట్రేషన్ ఆవశ్యకతను వివరించారు. అల్లూరు గ్రామంలోని జగనన్న లే అవుట్స్‌లో 318 మందికి ఇంటి పట్టాలు మంజూరు చేయడం జరిగిందని, అందులో ఇప్పటి వరకు 186 మందికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అయ్యిందని తహసిల్దార్ సురేష్, జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ ఇళ్లు ఉండాలనే ఉద్దేశ్యంతో ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు కట్టించాలనే ఉద్దేశ్యంతో ఇచ్చిన ఇంటి పట్టాను లబ్దిదారుల పేరు మీద రిజిష్టర్ చేయించి వారికి సర్వ హక్కులు కల్పిస్తోందన్నారు. రిజిస్ట్రేషన్ కార్యక్రమం మిషన్ మోడ్‌లో జరగాలని, మిగిలిఉన్న రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొత్తపట్నం తహసిల్దార్ సురేష్, ఎంపిడిఓ ఫణి కుమార్ నాయక్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను, గురువులను విద్యార్థులు ప్రేమించాలి



మార్టూరు, మేజర్‌న్యూస్: విద్యార్థిని విద్యార్థులు తమ తల్లిదండ్రులను, భవిష్యత్తుకు బాటలు వేసే గురువులను ఉంచాలని మార్టూరు రోటరీ అధ్యక్షులు తాళ్లూరి సాంబశివరావు అన్నారు. ఇంకొల్లు మండలం ఇడపలపాడు హైస్కూల్లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యం, విద్యా బోధన గురించి పాటల రూపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్స్ అందజేసి ప్రశ్నలకు సమాధానం చెప్పిన విద్యార్థులకు పెన్నులు బహూకరించారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు తాళ్లూరి సాంబశివరావు, ప్రధానోపాధ్యాయులు పేరిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్ పరిశుభ్రత, ఆరోగ్యం, విద్య మీదే ముఖ్యంగా ఆధారపడి వున్నదని అన్నారు. తల్లిదండ్రులను, గురువులను గౌరవించడం, దేవుని పట్ల భక్తి కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాష్టి సాంబశివరావు మాదాల సాంబశివరావు, దొడ్డా మహే ంద్ర, సామినేని జయరావు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొత్త ఓటర్లకు ఓటరు కార్డులు పంపిణీ: ఒంగోలు ఆర్డీవో విశేశ్వరరావు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పొలిటికల్ పార్టీల సమక్షంలో ఆర్డీవో కార్యాలయంలో జరిగింది. ఆర్డీవో మాట్లాడుతూ ఇప్పటి వరకు వచ్చిన ఫారం 6,7,8, పెండింగ్ ఫారమ్స్ వెంటనే పూర్తి చెయ్యాలని సూపర్ వైజర్లు, విఆర్వోలను దీని మీద దృష్టి పెట్టి వెంటనే పూర్తి చెయ్యాలని కోరారు. ఇప్పటి వరకు ఫారం 6 ద్వారా ఓటు నమోదు చేసుకున్న వారికీ ఫారం ఫారం 8 ద్వారా షిఫ్టింగ్ పెట్టుకున్న వారికీ జిల్లా వ్యాప్తంగా 150000 ఓటరు కార్డులు వచ్చాయని వాటిని పోస్టాఫీస్ ద్వారా రిజిస్టార్ పోస్టులో నమోదు చేసుకున్న ఓటర్లకు జిల్లా వ్యాప్తంగా ఒంగోలు నియోజకవర్గనికి సంబందించిన కార్డులు పంపించడం జరిగిందని తెలిపారు. త్వరలో రాబోయే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ముఖ్యంగా జిల్లా, ఒంగోలు నియోజకవర్గలో ఎన్నికల కోడ్ ప్రకటించిన తరువాత రాజకీయ పార్టీలు ఎన్నికల కోడ్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఒంగోలు నియోజకవర్గనికి సంబందించిన అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు కావలసిన అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు పరిశీలన, చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని తెలిపారు. అన్ని పెండింగ్ దరఖాస్తులను పూర్తి చేసి 8 తేదిన ముసాయిదా ఓటరు లిస్టులు విడుదల చెయ్యటం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఒంగోలు డిటి అజయ్ కుమార్ రెడ్డి, ఫిరోజే బాషా, కొత్తప ట్నం తాసిల్దార్ ఎస్. సురేష్, ఎంపిడివో శ్రీనివాసరెడ్డి, డిటి అర్జున్ రెడ్డి, పొలిటికల్ పార్టీల ప్రతినిధులు వైసీపీ దామ రాజు క్రాంతికుమార్, రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్య దర్శి, కటారి సంజీవ్, కాంగ్రెస్ ఎస్‌కె రసూల్, బీజేపీ బసినేపల్లి రాజశేఖర్, గుర్రం సత్యం, సిపిఎం రమేష్, టీడీపీ స్వరూప్, కట్టా శ్రీదేవి, సూపర్ వైజర్లు, వీఆర్వోలు, అధికారులు పాల్గొన్నారు.

# బీసీవై పార్టీతోనే ఎస్సీ, బిసీ, కాపులకు రాజకీయ ప్రాధాన్యత: మిరియం



ఒంగోలు, మేజర్‌న్యూస్: భారత చైతన్య యువజన పార్టీతోనే ఎస్సీ, బిసీ, కాపులకు రాజకీయ ప్రాధాన్యత సాధ్యమని 139 బిసీ కులాల జేఏసీ రాష్ట్ర ఛైర్మన్ మిరియం శ్రీనివాసులు అన్నారు. నగరంలో భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ చిత్రపటానికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ రామచంద్ర యాదవ్ బిసివై పార్టీ అధికారంలోకి వస్తే రెండు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా బీసీలకు, మరో రెండు సంవత్సరాలు కాపులకు, మరో ఒక సంవత్సరం ఎస్సీలకు ముఖ్యమంత్రి అవకాశం కల్పిస్తానని చెప్పిన సందర్భంగా రామచంద్ర యాదవ్‌కి పాలాబిషేకం చేశామన్నారు. 76 సంవత్సరాల స్వతంత్ర భారత దేశంలో ఏ రాజకీయ పార్టీ ప్రకటించని విధంగా ముఖ్యమంత్రి పదవిని మూడు భాగాలు విభజించినటువంటి రామచంద్ర యాదవ్ గొప్పతనం అని అన్నారు. ఇకనైనా కాపు సోదరులు మేల్కొని రాజ్యాధికారంలోకి రావాలంటే బీసీవై పార్టీ ద్వారానే సాధ్యంవుతుందని కాపు సోదరులు గుర్తించాలని అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే అంబేద్కర్ ఆలోచనతో బీసీవై పార్టీని స్థాపించినటువంటి రామచంద్ర యాదవ్ తీసుకున్న గొప్ప నిర్ణయాన్ని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ, కాపులు రానున్న ఎన్నికలలో ఆలోచించి మంచి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పడిన కొత్త రాజకీయ పార్టీలు సూచి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భయపడుతున్నారని, సభలు సమావేశాలు జరగకుండా అడ్డుకుంటున్నారని ఇది ప్రజాస్వామ్య దేశంలో మంచి పద్ధతి కాదని అన్నారు. ఈ సందర్భంగా మైనారిటీ సంఘ నాయకులు అబ్దుల్ గఫూర్ మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పార్టీలు వణికి పోతున్నాయని. మా మైనార్టీల మద్దతు బీసీవై పార్టీకి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి సామ్రాజ్యమ్మ ఆత్మ రాములు మాధవ దుర్గా భవాని అబ్దుల్ గఫూర్ విస్తరణ శంకర్ పద్మావతి దేవేందర్ అప్పారావు గోపికృష్ణ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ‘పల్లెకు పోదాం’లో బీజేపీ నాయకులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గిద్దలూరులో పల్లెకి పోదాంలో బాగా వచ్చిన జోనల్ ఇంచార్జి దయాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పి.వి.శివారెడ్డి, జిల్లా ఇంచార్జి రవి శంకర్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఇసి సభ్యుడు పిడతల రమేష్ రెడ్డి, అసెంబ్లీ కో కన్వీనర్ గుమ్మా రాముడు, ఓబీసీ మోర్చా నాయకులు దూదేకుల బాదుల్లా, తిరుపాల్ రెడ్డి, గిద్దలూరు పట్టణ అధ్యక్షుడు ఉదయ్ శంకర్ (శేఖర్) రామాంజనేయులు, కాసులు, చక్రం, ప్రవీణ్ ఉన్నారు. ఈ ప్రోగ్రాంలో బూత్ కమిటీ అయిన శక్తి కేంద్రాలు గురించి వివరించారు. పల్లెకి పోదాము ప్రోగ్రాం చెయ్యాలని బీజేపీలో చేరికలు కిసాన్ మోర్చా రాష్ట్ర ఇసి సభ్యుడు పిడతల రమేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పి.వి.శివారెడ్డి, జోనల్ ఇంచార్జి సమక్షంలో సుల్తానా, ముస్లింలు చేరారు.

## ‘సూర్య’ వార్తకు స్పందన
## తాగునీటి బోరుకు మరమ్మత్తులు చేసిన అధికారులు



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని సలకలవీడు గ్రామంలో గత కొన్ని రోజులుగా గ్రామంలో మోటార్స్ వెళ్లిపోవడంతో గ్రామ ప్రజలు నీటికి ఇబ్బంది పడుతున్నది గమనించిన సూర్య ప్రతినిధి ఈనెల 6వ తేదీ ‘సూర్య’ దినపత్రికలో రాగా అది చూసిన అధికారులు, పంచాయతీ వారు వెంటనే కొత్త మోటర్‌తో మరమ్మత్తులు చేసి నీటిని గ్రామ ప్రజలకు సకాలంలో అందే విధంగా చేశారు.గ్రామ ప్రజలు అధికారులకు, సూర్య యజమానానికి ధన్యవాదాలు తెలిపారు.

## నిండు మనసుతో స్వామిని ఆదరించండి: దామచర్ల సత్య



పొన్నలూరు, మేజర్‌న్యూస్: రాబోయే ఎన్నికల్లో ఎన్నికల్లో ఎమ్మెల్యే స్వామిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని దామచర్ల సత్య పిలుపునిచ్చారు. మండలంలోని ముత్తరసుపాలెం గ్రామంలో బుధవారం మన గ్రామానికి మన సత్యన్న కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అన్ని వర్గాల వారికి అండగా ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ కీలకంగా పనిచేయాలని 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా స్వామిని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పెద్దాయన దివంగత ఆంజనేయులు హయాంలో మారుమూల గ్రామాలకు సైతం మౌలిక వసతుల కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. తదనంతరం 2014 ఎమ్మెల్యే స్వామి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లారన్నారు. మన గ్రామానికి మన సత్యన్న కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరినీ కలిసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు అడకా స్వాములు, మండల పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు, మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు మండవ ప్రసాద్, సీనియర్ నాయకులు కర్ణా కోటిరెడ్డి, పిల్లి వెంకటనారాయణ రెడ్డితోపాటు పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అండగా నిలిచిన సీఎంను మరోసారి గెలిపించండి: అశోక్ బాబు



వేమూరు(భట్టిప్రోలు),మేజర్ న్యూస్: రాష్ట్రంలోని మహిళల అభ్యున్నతిని కాంక్షించి వారికి ఆర్థిక పరిపుష్టి ని కల్పించేందుకు అనేక రకాల పథకాలను ప్రవేశపెట్టి అండగా నిలిచిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ప్రతి ఒక్కరూ మనస్పూర్తిగా ఆశీర్వదించాలని, అండగా నిలిచిన వ్యక్తిని మరోసారి గెలిపించాలని వేమూరు నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు కోరారు. బుధవారం వేమూరులో నిర్వహించిన ఆసరా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చంద్రబాబు నాయుడు మహిళలను విస్మరించి పాలించారని వారికి సరైన న్యాయం చేయలేదన్నారు.ఈనాడు జగన్ మోహన్ రెడ్డి పాలనలో ప్రతి మహిళ ఆర్థిక పరిపుష్టితో నిలబడేందుకు వారి కుటుంబం అప్పుల పాలు కాకుండా ఆనందంగా జీవించేందుకు ఎంతగానో సహకరిస్తున్నారన్నారు. ఏ మహిళ బంగారు వస్తువులను తాకట్టు పెట్టటం గాని,నోట్లు వ్రాసి వడ్డీకి అప్పు తెచ్చుకోవడం కానీ, ఇతర ఫైనాన్స్ కంపెనీలను ఆశ్రయించడం కానీ లేకుండా ఆర్థిక స్వావలంబన కల్పించారన్నారు. అలాంటి వ్యక్తిని మహిళలు ఎలా మరుస్తారని ఆయన ప్రశ్నించారు. ఆసరా ద్వారా 992 మంది సభ్యులకు రూ 7 కోట్ల 89 లక్షలనగదు చెక్కులను పంపిణీ చేశారు.నూతనంగా ప్రవేశపెట్టిన అనేక పథకాలను వివరించారు. ఈ సందర్భంగా మహిళలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు దాసరి థెరీసా, కోఆర్డినేటర్ శ్రీలక్ష్మి, ఏపిఎం శోభన్ బాబు, జడ్పి టిసి గాజుల హేమలత, సర్పంచ్ లక్ష్మీ తిరుపతమ్మ, యార్డు చైర్మన్ ఉప్పు శిరీష,మాజీ చైర్మన్ బొల్లిముంత ఏడుకొండలు, సొసైటీ అధ్యక్షులు గాజుల భానుప్రకాష్,జె సి ఎస్ కన్వీనర్ దాది సుబ్బారావు, పలువురు వైసీపీ నేతలు,మూడు వేలకు పైగా డ్వాక్రా గ్రూపుల సభ్యులు హాజరయ్యారు.

# పనులు ప్రారంభించకపోతే ఉపాధి సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తప్పవు



టంగుటూరు, మేజర్‌న్యూస్: గ్రామాలలో ఉపాధి పనులు ప్రారంభించకపోతే సంబంధిత ఏపీవో, ఫీల్డ్ అసిస్టెంట్‌లపై క్రమశిక్షణ చర్యలు తప్పవని ఒంగోలు క్లస్టర్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.వెంకటస్వామి పేర్కొన్నారు. టంగుటూరులోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయం వద్ద బుధవారం కొండపి, జరుగుమల్లి, టంగుటూరు మండలాలకు చెందిన ఉపాధి హామీ పథకం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టంగుటూరు మండలంలో 1000 మందితో జరుగుమల్లి మండలంలో 1000 మందితో, కొండపి మండలంలో 1500 మంది కూలీలతో ప్రతి గ్రామంలో పనులు ప్రారంభించాలని ఉపాధి హామీ సిబ్బందికి ఆదేశించారు. ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉన్నందున మూడు మండలాలలోని పనులను మంజూరు చేయించుకుని సిద్ధంగా ఉండాలని తెలిపారు. గృహ నిర్మాణా నికి సంబంధించి 90 రోజులకు బిల్లులు చెల్లించాలని ఉపాధి సిబ్బందికి ఆదేశించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో పనులు ప్రారంభించాలని సూచించారు. ఉపాధి పనులు జరిగే ప్రాంతాన్ని తాను ఆకస్మిక తనిఖీలు చేసి అవకతకంలో జరిగితే తగు చర్యలు తీసుకుంటానని ఉపాధి సిబ్బందికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొండపి, జరుగుమల్లి, టంగుటూరు మండలాల ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

# క్విస్‌లో అట్టహాసంగా క్విస్ ఫెస్ట్ వేడుకలు ప్రారంభం





ఒంగోలు, మేజర్‌న్యూస్: క్విస్ ఫెస్ట్ 2024 అనేది ఆంధ్రప్రదేశ్ ఆర్థిక, సంస్కృతిని ప్రదర్శించడానికి ఉద్దేశించిన ఒక ముఖ్యమైన కార్యక్రమం. మూడు రోజుల పాటు (7, 8, 9 తేదీలలో )అట్టహాసంగా నిర్వహించనున్నారు. విభిన్న శ్రేణి కార్యకలాపాలతో ఇది టెక్నికల్, స్పోర్ట్స్, సాంస్కృతిక కార్యక్రమాలను హొస్ట్ చేస్తుంది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధులుగా డా.జి.వి.ఎల్. ప్రసాద్, వైస్ ఛాన్సలర్ జే.ఎన్.టీ.యూ కాకినాడ, ప్రొఫెసర్ డి.వి.ఎల్ సోమయాజులు - డైరెక్టర్ ట్రిపుల్ ఐటి డియం కర్నూలు, రిటైర్డ్ డైరెక్టర్ ఇస్రో - డా.బి.వి. సుబ్బా రావు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. కాలేజీ ఫౌండర్, చైర్మన్ డా.ఎన్.సూర్య కల్యాణ చక్రవర్తి, వైస్ చైర్మన్ డా.ఎన్. శ్రీగాయత్రీ పాల్గొన్నారు. క్విస్ కళాశాల ప్రిన్సిపాల్ డా.వై.వి.హనుమంత రావు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.దక్షిణా మూర్తి, ఫెస్ట్ కన్వీనర్ డా.ఎల్.భారతి పాల్గొన్నారు. జే.ఎన్.టి.యూ.కే వైస్ ఛాన్సలర్ డా.జి.వి.ఎల్.ప్రసాద్ రావు మాట్లాడుతూ చాలా తక్కువ విద్యార్థులతో ప్రారంభమైన క్విస్ కళాశాల ఈ రోజు ఉన్నత శిఖరాలను అధిరోహించి ఎన్‌బిఎ, ఎన్ఎఎసి స్వయం ప్రతిపత్తిని సాధించి రాష్ట్రంలో గల, దేశంలో గల అత్యున్నంతమైన కళాశాలతో పోటీ పడే స్థాయికి ఎదిగినందుకు ఆయన సంతోషాన్ని వ్యక్తపరిచారు. త్వరలో ఈ కళాశాల యూనివర్సిటీ స్థాయి గుర్తింపును సాధిస్తుందని ఆశించారు. ట్రిపుల్ ఐటి డియం కర్నూలు డైరెక్టర్ సోమయాజులు మాట్లాడుతూ ఈ కళాశాల దేశంలోనే అత్యధికమైన ఇన్‌టేక్ కలిగి తదనుగుణంగా విద్యార్థులకు లేటెస్ట్ టెక్నాలజీ ఏఐ, డేటా సైన్స్, మెషీన్ లెర్నింగ్ మొదలగు కోర్సులతో విద్యార్థులను చక్కగా పరిశ్రమలకు కావలసిన స్కిల్స్‌కు అనుకూలంగా తయారు చేస్తున్నందుకు కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు. వీటితో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమములైన క్లాసికల్ డాన్స్, బుట్ట బొమ్మ జానపద నృత్యం, శివ తాండవం, దేశమాత డాన్స్ మొదలగు చక్కటి కార్యక్రమాలతో విద్యార్థి, విద్యార్థులు కన్నుల పండుగగా ప్రదర్శించారు.ఆటల పోటీలను వైస్ ఛాన్సలర్, ట్రిపుల్ ఐటి డైరెక్టర్, కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ మూడు రోజులు కళాశాలలో ఒక పండుగ వాతావరణం నెలకొని విద్యార్థులు, ఉపాధ్యాయులు, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేస్తారని ప్రిన్సిపాల్, చైర్మన్ ఆశించారు.

# వెలుగొండ ప్రాజెక్టుపై పాలకులకు చిత్తశుద్ధి లేదు



మార్కాపురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణంపై పాలక ప్రభుత్వం చర్యలు మంచిది కాదని, జరగని పనిని జరిగినట్లు చూపించి మళ్లీ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు వి.సుదర్శన్ ధ్వజమెత్తారు. శ్రీ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు సత్వర నిర్మాణం పూర్తి కొరకు, నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం 1800 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయాలని, మార్కాపురం డివిజన్ కేంద్రంగా నూతన జిల్లా ఏర్పాటు ప్రకటన చేయాలని కోరుతూ బుధవారం ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కానిదే, జాతికి అంకితం చేయనిదే ఎన్నికలకు రామని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పిన మాట నెరవేరకపోవడంతో రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రకాశం జిల్లా ప్రజలు తగిన బుద్ధి చెబుతారనే కారణంతో వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కానిదే ప్రారంభిస్తామని కపట నాటకాలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రకాశం జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించిన ఇద్దరు మంత్రులు, ఎమ్మెల్యేలు వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణానికి సరిపడా నిధులు రాబట్టలేకపోయారని విమర్శించారు. పశ్చిమ ప్రకాశంలోని ఎమ్మెల్యేల చేతకానితనమే మార్కాపురం జిల్లా ఏర్పాటు కాలేదని దుయ్యబట్టారు. సిపిఐ జిల్లా నాయకులు అందే నాసరయ్య, సిపిఐ(ఎం) జిల్లా నాయకులు డి.సోమయ్యలు మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టుపై చిత్తశుద్ధి లేదని ప్రజలను మభ్యపెడుతూ కాలయాపన చేస్తున్నారని, అందుకు నిదర్శనమే గత బడ్జెట్లో 101 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేయడమన్నారు. సర్వం కోల్పోయిన నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చేయకుండా పూర్తికాని ప్రాజెక్టును ఏ విధంగా ప్రారంభిస్తారని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. నిజంగా ప్రాజెక్టు పూర్తయితే అఖిలపక్ష పార్టీల నాయకులను తీసుకుపోయి చూపించాలని కోరారు. రౌండ్ టేబుల్ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు ఎం.వి. సురేష్, బిజెపి పార్టీ ఇన్‌చార్జి పి.వి.కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకురాలు రెహానా బేగం, జి.బాల నాగయ్య, పి.రూబెన్ జనసేన నాయకులు సిరిగిరి శ్రీను, బొందిలి కాశీరాం సింగ్, కె.వి.పి.ఎస్ నాయకులు రాజు, ప్రజా సంఘ నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సమయంలో డీఎస్సీ పేరిట మరో మోసం

**- నిరుద్యోగులను మెగామోసం చేసిన జగన్మోహన్ రెడ్డి**

**- ఇంటింటి ప్రచారంలో ఇంటూరి నాగేశ్వరరావు**

కందుకూరు, మేజర్‌న్యూస్: ఎన్నికలు దగ్గరకు వస్తున్న వేళ డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను మరోసారి వంచించడానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్



ఇంటూరి నాగేశ్వరరావు ధ్వజమెత్తారు పట్టణంలోని 4వ వార్డు సాయిబాబా గుడి ప్రాంతంలో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా, ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాక ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ తో పాటు మెగా డీఎస్సీ నిర్వహిస్తానని ఎన్నికలకు ముందు జగన్ చెప్పిన మాటలను గుర్తు చేశారు. మొదట 23 వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తానని చెప్పిన ఆయన, నాలుగున్నర సంవత్సరాలుగా పట్టించుకోకుండా ఇప్పుడు నిద్రలేచారని విమర్శించారు. మధ్యలో ఒకసారి 18 వేల పోస్టులు అని చెప్పి, మరోసారి 8 వేలు పోస్టులు మాత్రమే ఖాళీగా ఉన్నాయని మాట మార్చి, ఇప్పుడు 6,100 పోస్టులతో నోటిఫికేషన్ విడుదల చేశారని చెప్పారు. ఇదేనా మీరు గొప్పగా చెప్పిన మెగా డీఎస్సీ అని నాగేశ్వరరావు ప్రశ్నించారు. నాలుగున్నరేళ్ళు నిరుద్యోగులను, యువతను గాలికి వదిలేసి ఇప్పుడు ఓట్ల కోసం వెళితే యువత నిలదీస్తారన్న భయంతో హడావుడిగా 6 వేల పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారని నాగేశ్వరరావు విమర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, షేక్ సలాం, ముచ్చు వేణు, షేక్ రూబీ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన కదిరి బాలకృష్ణ



కనిగిరి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు సోదరుడు కదిరి బాలకృష్ణ, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ బుధవారం తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ నెల 18వ తేదీన హైదరాబాద్ లోని హైటెక్స్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే తన కుమారుడు ఈషాన్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరారు. వివాహ ఆహ్వాన పత్రికను సీఎం జగన్మోహన్ రెడ్డికి అందజేశారు.

## ముత్తుముల సమక్షంలో 100 కుటుంబాలు టిడిపిలో చేరిక



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని 18వ వార్డులో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జి ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో సాగనబోయిన శ్రీనివాసులు, ఎస్.హాసన్ బాషా, ఎం.రంగనాయకులు, ఎం.శోభన్ బాబు, పి.కేషాలు ఆధ్వర్యంలో 100 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక రెడ్డి టిడిపి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో అశోక్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.



## ఒక్కసారి ఓటు వేయండి .. శబాష్ నరేంద్ర వర్మ అనిపించుకుంటా







బాపట్ల, మేజర్‌న్యూస్: జాతీయ తెలుగుదేశం పార్టీ, జనసేన సంయుక్తంగా ఇంటింటికి తెలుగుదేశం, మీ మాట - నా బాట, జనసేన టిడిపి జనబాట కార్యక్రమం బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల మండలం ముత్తాయపాలెం గ్రామంలో తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు కలిసి వెళ్లి టిడిపి, జనసేన ఉమ్మడి మినీ మేనిఫెస్టో ను మహిళామణులకు వివరించారు. అనంతరం తన గురించి వివరించే పుస్తకం మరియు చీర, చేతి సంచి ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. ముందుగా అభయాంజనేయస్వామి దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముత్తాయపాలెం సెంటర్ నందు తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని, ఒక్కసారి ఓటు తనకి వేయాలని, మీ చేత శభాష్ నరేంద్ర వర్మ అనిపించుకుంటానని అన్నారు. ఎంతో కష్టపడి, నిజాయతి గా ప్రజలకు సేవ చేయాలనీ రాజకీయాల్లోకి వచ్చాన్నారు. ఒక్కసారి తనకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాబోయే రోజుల్లో ముత్తాయపాలెం గ్రామమును అభివృద్ధి చేసే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. బాపట్ల శాసన సభ్యులు తన, మన అనే తారతమ్యం లేకుండా ఎక్కడ చుసిన అవినీతి చేస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఇలాంటి వ్యక్తులకు అధికారం ఇవ్వడం మన బాపట్లకు అవసరమా..? నేను అవినీతికి తావులేకుండా పని చేస్తానని గర్వంగా చెపుతున్న తప్పనిసరిగా తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేసుకుందాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరికి-మన శివన్న

**- బూచేపల్లి కుటుంబానికి బ్రహ్మరథం పట్టిన ఎన్‌బి పాలెం గ్రామ ప్రజలు**





తాళ్లూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే స్థాయి అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో మునిగి తేలుతున్నారు. అందులో భాగంగా దర్శి నియోజకవర్గం ఇన్చార్జి దర్శి మాజీ శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ప్రజల్లోకి తమదైన శైలిలో ప్రచారం చేస్తున్నారు. మండలంలోని నాగంబొట్లపాలెం గ్రామానికి వచ్చిన బూచేపల్లి కుటుంబానికి వైఎస్ఆర్సిపి నాయకులు. గ్రామ సర్పంచ్ చిమాట సుబ్బారావు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. బూచేపల్లి శివప్రసాద్ రెడ్డితో పాటుగా జడ్పీ చైర్పర్సన్ వెంకాయమ్మ కూడా వచ్చారు. వారి రాకతో మండల వైఎస్ఆర్సిపి నాయకులలో, కార్యకర్తలలో, నూతన ఉత్సాహంతో ఆయన వెంట నడిచారు. ఆయన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలతో బూచేపల్లి కుటుంబాన్ని ఆదరించండి గత 25 సంవత్సరాలుగా మీ వెంటే ఉంటున్న మీకోసమే నా ప్రతి అడుగు మీ సంక్షేమమే నా ఆశయం మీ సమస్యలే పరిష్కరించడానికి నేను ఉన్నానని నన్ను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దీవించి మీ వద్దకు పంపాడు అని మీరు మా బూచేపల్లి కుటుంబాన్ని ఆదరించి మీకు సేవ చేసే భాగ్యాన్ని నాకు కల్పించాలని నేనెప్పుడూ మీ వెంటే ఉంటూ మీకోసమే మీ పిల్లల భవిష్యత్తు కోసమే మీ గ్రామాల అభివృద్ధి కోసమే మీ సమస్యల పరిష్కారం కోసమే మీతో ఉంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పోశం మధుసూదన్ రెడ్డి, కోట రామిరెడ్డి, జి.మోషే, ఐవి సుబ్బా రెడ్డి, సొసైటి అధ్యక్షులు యాడిక యలమందా రెడ్డి, ఎస్సి సెల్ అధ్యక్షులు పి.దేవదానం, మాజీ చైర్మెన్ కటకంశెట్టి శ్రీనివాసరావు, వైసిపి జిల్లా యూత్ కార్యదర్శి రామకృష్ణ, ఎంయల్ఓ బి.నాగ మల్లేశ్వర రెడ్డి, గుజ్జుల యోగి రెడ్డి, తిరుపతి రెడ్డి, గువ్వల శ్రీనివాస్ రెడ్డి, కొండా రెడ్డి పాల్గొన్నారు.

## పేదలకు మరింత చేరువుగా ప్రభుత్వ వైద్యం



కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో పేద ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు ఉచితంగా అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. బుధవారం కనిగిరి పట్టణంలోని ఆరవ సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పాల్గొని ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని ఎక్కువమంది ప్రజలకు ఉచితంగా సేవలు అందించేందుకు రెండవ దశ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్నికి సీఎం జగన్ మోహన్ రెడ్డి నాంది పలికారని అయన కొనియాడారు. మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకానికి రూపకల్పన చేసి ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలు అందిస్తే నేడు ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 4 అడుగుల ముందుకు వేసి ఫ్యామిలీ డాక్టర్ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. మున్సిపల్ కమిషనర్ కె.డానియల్ జోసఫ్ మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులను దృష్టిలో పెట్టుకుని జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ దశ ప్రారంభించడం జరిగిందన్నారు. వైద్య శిబిరంలో అన్ని వ్యాధులకు ఉచిత చికిత్సఅందించి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియర్శానంద, వైద్య అధికారులు రోహిణి రెడ్డి, నాగరాజు, వార్డ్ కౌన్సిలర్ దాసరి పద్మ, మురళీకృష్ణ, వైద్య సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటరీ లు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# టీడీపీ గెలుపుకు బీసీలు కృషి చేయాలి

- ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు నూకసాని బాలాజీ
- దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు గోరంట్ల రవికుమార్

తాళ్లూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోని బీసీలకు ఎంతో ప్రయోజనం చేకూరిందని రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి బీసీలు అందరూ కష్టపడి పనిచేయాలని ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు బాలాజీ అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరులో మండల పార్టీ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు పి.రమేష్ బాబు ఆధ్వర్యంలో జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. ముందుగ ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం జయహో బీసీ కార్యక్రమంలో పాల్గొని టిడిపి ప్రభుత్వంలో బీసీలకు సథకాలతో పాటు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వారికి అండగా నిలిచిన పార్టీ తెలుగుదేశం పార్టీని అన్నారు. వైకాపా ప్రభుత్వంలో బీసీలను అనేక విధాలుగా ఇబ్బందులు పెట్టి వారికి పథకాలు అందకుండా చేశారన్నారు. దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో



తెలుగుదేశం పార్టీ గెలవకుంటే ప్రజలు బతకలేరని అన్నాడు. పార్ల మెంట్ కార్యవర్గ సభ్యులు మనం రమేష్ బాబు మాట్లాడుతూ తారక రామారావు తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడడానికి పార్టీ పెట్టినప్పటి నుంచి బీసీల పార్టీగానే తెలుగుదేశం పార్టీని పిలుస్తారు. అని అన్నారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం నాయకులను కార్యకర్తలను అనేక విధాలుగా కష్టపెట్టి జైలుకు పంపించిన ధైర్యంగా నిలబడ్డారని ఈ ఐదు సంవత్సరాల అరాచక పాలన చూసి ప్రజలు విసిగి పాయారని అన్నారు. జనసేన మండల పార్టీ అధ్యక్షుడు కూటాల ప్రసాద్ మాట్లాడుతూ టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వాల బీసీల సహకారంతో వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ నాయకులు బడే, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు, దర్శి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు పరిశుద్ధ రావు, మైనార్టీ అధ్యక్షులు షేక్ మీరా మొహిద్దిన్, దర్శి నియోజకవర్గం బీసీ సెల్ నాయకులు వి.నాగేశ్వర రావు, సీనియర్ నాయకులు పాశం సూరి బాబు, మేడగం వెంకటేశ్వర రెడ్డి, ఐ.శ్రీనివాస్ రెడ్డి, తిరపతి స్వామీ, లక్ష్మి నారాయణ, కైపు రామకోటిరెడ్డి, రాచకొండా వెంకట రావు, చిగుళ్ల వేంకటరావు, బీసీ యువ నాయకులు రాజు, వై.అంజి బాబు, నాగేంద్ర బాబు, బికేవి పాలెం గ్రామ అధ్యక్షుడు పుట్టా నరసింహారావు, యువ నాయకులు సానే సురేశ్, ఎన్.ఆది నారాయణ రెడ్డీ, కైపూ నాగర్జున రెడ్డీ, యాథం శ్రీను, ఎస్సి సెల్ నాయకులు ఎఫ్రాయిం, జన సేన వీర మహిళ మారాబత్తుల సుజాత, జనసేన నాయకులు కన్నెగంటి వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన చినపరిమి గ్రామ వైసీపీనేతలు, కార్యకర్తలు



చుండూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: చుండూరు మండలం చినపరిమి గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పనిచేయాలని నిశ్చయించుకొని బుధవారం మాజీ మంత్రి ఆనందబాబు సమక్షంలో,వైసీపీ పార్టీ నుండి వైదొలగి, తెలుగుదేశం పార్టీలోకి కొక్కిలిగడ్డ చిరంజీవి, చొప్పర రేవంత్,పెదపూడి కళ్యాణ్,చొప్పర ఇశ్రాయేలు వారితో పాటు దాదాపు 10కుటుంబాలకు చెందిన వైసీపీ నేతలు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు.పార్టీ లో చేరిన వైసీపీ కార్యకర్తలకు మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీపొలీట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ,ముందుగా వైసీపీ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీ లోని కి వచ్చిన చుండూరు మండలం చిన పరిమి కొక్కిలిగడ్డ చిరంజీవి,చొప్పర రేవంత్,పెదపూడి కళ్యాణ్,చొప్పర ఇశ్రాయేలు వారితో పాటు దాదాపు 10 కుటుంబాలు పార్టీ లోకి రావటం అనందం గా ఉందన్నారు. రాబోయే కాలంలో మనమందరం కలిసి పనిచేద్దామని ఈ సందర్భంగా తెలిపారు. మీరు ఐక్యంగా పనిచేసి, రాబోయే రోజుల్లో ఎన్నికలు ఎప్పుడు వచ్చిన తెలుగుదేశం పార్టీ ని విజయతీరాల కు చేర్చే భాద్యత ప్రతి ఒక్క కార్యకర్త తీసుకోవాలని ఆనంద బాబు తెలిపారు.ఈ కార్యక్రమం లో చుండూరు మండల,చినపరిమి గ్రామ తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సేవలు ప్రజలకు అందించడానికి గ్రామదర్శిని: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: గ్రామ దర్శిని కార్యక్రమాన్ని జిల్లా అధికారులు చిత్తశుద్ధితో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా చెప్పారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై జిల్లా, మండల స్థాయి అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వీక్షణ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు అందించడానికే గ్రామదర్శిని కార్యక్రమాన్ని చేపట్టామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారులుగా 70 మందిని నియమించామన్నారు. ఈనెల 9వ తేదీన 70 గ్రామాలలో అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేయాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడే ప్రజల సమస్యలు క్షుణ్ణంగా తెలుసుకోగలమన్నారు. గ్రామదర్శిని ద్వారా వాటిని పరిష్కరిస్తామన్నారు. గ్రామ సచివాలయాలు, అంగన్ వాడి కేంద్రాలు, ప్రభుత్వ వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలలు, వైద్య ఉప కేంద్రాలు, గ్రామ పంచాయితీ కార్యాలయాలను తనిఖీ చేయాలన్నారు. ఇప్పటికే రెండు పర్యాయాలు గ్రామ దర్శిని కార్యక్రమాన్ని చేపట్టగా, 1,245 సమస్యలు గుర్తించామన్నారు. అందులో 1000 సమస్యలు పరిష్కరించాన్నారు.ఆరోగ్యశ్రీ కార్డులు జిల్లాకు మూడు లక్షల 78,000 రాగా, 2.27 లక్షలు ఎందుకు పంపిణీ చేయలేదని అధికారులను కలెక్టర్ రంజిత్ బాషా నిలదీశారు. చిన్నగంజాం, చీరాల, మార్టూరు, చెరుకుపల్లి, నిజాంపట్నం, అమర్తలూరు మండలాలలో పంపిణీ జాప్యంపై ఆరా తీశారు. విధి నిర్వహణలో నిర్లిప్తత వీడాలన్నారు. కుల గణన సర్వే ప్రక్రియ రాష్ట్రమంతా 90 శాతం పూర్తికాగా, జిల్లాలోని సంతమాగులూరులో 85 శాతం, కొరశపాడులో 86% పురోగతి ఏమిటని నిలదీశారు. సర్వే ప్రక్రియ పక్కాగా జరగాలన్నారు.జగనన్న కాలనీలలో 899 గృహ నిర్మాణాలు తుది దశకు చేరాయని కలెక్టర్ చెప్పారు. నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోకపోవడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. కాలనీలలో భూమి చదును చేసే పనులు పెండింగ్ లో ఉందరాదన్నారు. స్వయం సహాయక సంఘాలలోని 1,201 మంది మహిళ లకు రుణ సదుపాయం కల్పించాల న్నారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు ప్రతిరోజు లక్ష్యాలు నిర్దేశించి పనులు పూర్తి చేయించాలన్నారు. నిర్మాణాలు పూర్తి చేసిన సచివాలయాలు, ఆర్ బి కే లు, ఆరోగ్య కేంద్రాల భవనాలు వెంటనే ప్రారంభించాలన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ లందరూ తమ మండలాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి నివేదిక పంపాలన్నారు. లోపాలు, సౌకర్యం లేకుంటే వాటిని స్పష్టంగా వివరించాలన్నారు. దివ్యాంగులు,80 సంవత్సరాలు దాటిన వారి వివరాలను పరిశీలిం చాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో రేపల్లె ఆర్డిఓ హేలా షారోన్, గృహ నిర్మాణ శాఖ పిడి ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఎస్ విజయమ్మ, డ్వామా పీడీ బి.అర్జున్ రావు, పి ఆర్ ఎస్ఈ హరేరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి అండగా ఉంటాం

రేపల్లె మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శాసనసభ్యులు అనగాని సత్య ప్రసాద్ అన్నారు. మండలంలోని ఇటీవల మరణించిన సానుభూతి పరుల కుటుంబాలను పరామర్శించారు. లంకెవానిదిబ్బ గ్రామంలో మండవ పేతురు పెద్దకర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. నల్లూరిపాలెం గ్రామంలో తుమ్మల రవిచంద్ర అకాల మరణానికి చింతూస్తూ రవిచంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులార్పించారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కుటుంబంలో పెద్దవారిని కోల్పోవడం విచారకరం అన్నారు. ఆయా కుటుంబాలకు టీడీపీ కుటుంభ సభ్యులు అండగా ఉంటారని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో రేపల్లె రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు రేపల్లె రామాంజనేయులు, మాజీ వైస్ ఎంపీపీ కోపనాతి రాజశేఖర్, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని బల్లికురవ గ్రామంలో బుధవారం అద్దంకి నియోజకవర్గ శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ పలువురిని పరామర్శించారు. ముందుగా మండల తెలుగుదేశంపార్టీ నాయకుడు గొట్టిపాటి లక్ష్మయ్య భార్య అనురాధ దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. గ్రామంలో కంభం పాటి అంజమ్మ కాలికి శస్త్రచికిత్స చేయించుకోగా వారిని పరామర్శించారు. కత్తి బుల్లి అంజయ్య గుండె సమస్యతో బాధపడుతుండటంతో వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్తితి గురించి వాకబు చేశారు. ఆయన వెంట మండల నాయకులు, గ్రామ నాయకులు, టిడిపి కార్యకర్తలు ఉన్నారు.

## అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కాకుటూరు వారి పాలెం గ్రామానికి చెందిన కొత్తపల్లి జోగి బాబు మంగళవారం రాత్రి టంగుటూరు బస్టాండ్ సమీపంలో 18 అక్రమ మద్యం సీసాలు తరలిస్తుండగా జోగి బాబులు అరెస్టు చేసినట్లు ఎస్సై ఏ.నాగేశ్వరరావు తెలిపారు. అరెస్టు చేసిన జోగి బాబు వద్ద నుండి 18 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై నాగేశ్వర రావు తెలిపారు. మండలంలో అనుమతి లేకుండా మద్యం విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కృష్ణ పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్‌గా రవిబాబు బాధ్యతలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల నూతన తహశీల్దారుగా కె.రవిబాబు బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల విధి నిర్వహణలో భాగంగా గుంటూరు జిల్లా తెనాలిలో తహశీల్దార్‌గా పనిచేస్తూ బదిలీపై ఉలవపాడుకు వచ్చారు. ఇక్కడ తహశీల్దారుగా పనిచేస్తున్న ఆర్.బ్రహ్మయ్య బాపట్లకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ వీరయ్య, రిసర్వ్ డి.టి. రాము, సర్వేయర్ శ్రీనివాసులు, వీఆర్వోలు, సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు.

## తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆర్డీఓ జాన్ఇర్విన్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: బుధవారం స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయాన్ని కనిగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి పి.జాన్‌ఇర్విన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ మండలంలో అన్ని పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు పరిశీలించి తగిన వసతులు కల్పించి ఎన్నికలకు సిద్ధంగా ఉంచాలని అదేవిధంగా సచివాలయాల పరిధిలో జరుగుతున్న ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతంగా ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పూర్తిచేయాలని మండలంలో రెవెన్యూ భూసమస్యలపై ప్రత్యేక దృష్టి సక్రమంగా ఉన్నవాటిని పరిష్కరించాలని ప్రభుత్వ స్థలాలు పశువులబీడు భూములు ఆక్రమణలకు గురికాకుండా చూడాలని ఎవరైనా ఆక్రమణకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుని ప్రభుత్వ స్థలాలు భూములు కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జాన్‌ఇర్విన్, తహశీల్దార్లు షేక్ నాగుల్ మీరా, యంపిడిఓ, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

భట్టిప్రోలు,మేజర్ న్యూస్:బాపట్లలో జరిగిన ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి కి,ఏపీ సీపీఎస్పీఏ జిల్లా అధ్యక్షులు గుర్రం మురళీ మోహన్ ఆధ్వర్యంలో మెమోరాండం అందించారు.అనంతరం వారు మాట్లాడుతూ హిమాచల్ ప్రదేశ్ కర్ణాటక తెలంగాణ రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసిందని అదేవిధంగా మన రాష్ట్రంలో సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వినతి పత్రాన్ని అందించామన్నారు.ఈ సందర్భంగా షర్మిల రోడ్ షో లో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఏ.శ్రీనివాసరావు,వెంకయ్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## బాలవికాస్ చిన్నరులచే శ్రీ సత్య సాయి గాయత్రి తండులార్చన

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల పరిధిలోని స్థానిక సత్యసాయి భజన మండలి అధ్యక్షులు మానేపల్లి సుబ్బారావు ఆధ్వర్యంలో బాలవికాస్ చిన్నరులచే శ్రీ సత్య సాయి గాయత్రి తండులార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు.సత్యసాయి భజన మండలి సభ్యులు మానేపల్లి శశికళ తూనుగుంట్ల నాగమణి,ముద్దుల నళిని ల పర్యవేక్షణలో బాలవికాస్ పిల్లలచే స్వామివారి గాయత్రి మంత్రం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల వికాస్ పిల్లలందరూ 108 పర్యాయ ములు సత్యసాయి గాయత్రి మంత్రాన్ని స్మరిస్తూ తండులార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అసతోమా సద్గమయా శాంతి మంత్రాన్ని పఠించారు.

# రాబోయే ఎన్నికల్లో అశోక్ రెడ్డి గెలుపుకు కృషి చేస్తాం





గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని అమ్మవారి శాల వీధి, మెయిన్ రోడ్డు నందు జిలకర సత్యనారాయణ, వాడకట్టు శివ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన 40 కుటుంబాలు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ సమక్షంలో వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి టీడీపీ కండువా కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీలో చేరిన ఆర్యవైశ్య సోదరులు మాట్లాడుతూ వైసీపీ పాలనలో వ్యాపారస్థులు అన్నీ విధాలుగా నష్ట పోయామని, జగన్ రెడ్డి నిరంకుశ విధానాలతో వాణిజ్య రంగాలపై చేసిన దాడులను ఎప్పటికి మరువలేమని, రాబోయే ఎన్నికల్లో అన్నీ వ్యాపార రంగాలకు చెందిన సోదరులు గిద్దలూరు నియోజకవర్గంలో అశోక్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపిని వీడి టీడీపీలో చేరిన వాడకట్టు యోగేశ్వరరావు, దమ్మాల మధు, శివపురం వెంకటేశ్వర్లు, వాడకట్టు చిన్న, సత్యనారాయణ, రాచపాటి నరసింహారావు, వాడకట్టు సాయి, నటుకుల సాయి, నటుకుల శ్రీను, నటుకుల నాగ రాజు, శివపురం వెంకటరామయ్య, గోపాల్, సేగు కిరణ్, సూరె నాగేశ్వరరావు, సింగరి రంగస్వామి, టి.మోహన్, ఎం.శ్రీనివాసులు, కే.రామకృష్ణ, ఎం.సత్య నారాయణ, తుమ్మలపెంట సత్యనారాయణ, గిద్దలూరు పట్టణ అధ్యక్షుడు సయ్యద్ శానేషావలి, జడ్పిటిసి సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్ రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు బిల్లా రమేష్ యాదవ్, పాలుగుళ్ళ చిన్న శ్రీనివాసరెడ్డి, బూన బోయిన చంద్రశేఖర్ యాదవ్, ఆరవీటి సుబ్రహ్మణ్యం, కమతం శ్రీను, శివపురం మురళి, బొమ్మినేని వెంకటేశ్వర్లు, మోడీ గారి కృష్ణ, మండ్ల రంగనా యకులు, గర్రె సాయినాథ్, సూరే మహేష్, పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరి తెలపాలి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలో యంఆర్‌పియస్ కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వైఖరి గురించి మాట్లాడుకోవటం జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా సంతనూతలపాడు యంఆర్‌పియస్ నియోజక వర్గ నాయకులు పాటిబండ్ల జక్రయ్య, వంశీ పాల్గొని జక్రయ్య మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో సుదీర్ఘంగా జరుగుతున్నా ఎస్సీ వర్గీకరణ ఉద్యమం ఫలితంగా ప్రస్తుతం సుప్రీం కోర్టులో ఎస్సీ వర్గీకరణపై జరుగుతున్న విచారణలో భాగంగా తెలంగాణ, పంజాబ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర తమ రాష్ట్రాల తరుపున లాయర్లను నియమించినది. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంనుండి లాయర్‌ని నియమించకపోవటం, జగన్మోహన్ రెడ్డి వైఖరి ఏంటో అర్థం అవుతుంది. గత ఎన్నికల్లో అత్యధికంగా మాదిగల ఓట్లతో గద్దెనెక్కి, ఎంపీగా ఉన్నప్పుడు వర్గీకరణకు అనుకూలంగా కేంద్రానికి లేఖను ఇచ్చి, ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ గురించి పట్టించుకోక పోవటం బాధాకరం అన్నారు. వంశీ మాట్లాడుతూ మాట తప్పను, మడమ తిప్పను అని అన్న జగన్ మోహనరెడ్డి, ఇప్పుడు మాట తప్పడం, మాదిగలను వైసీపీ పార్టీకి దూరం చేసుకోవటమే అని ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై స్పష్టత తెలియచేసి, సుప్రీం కోర్టులో లాయర్‌ని నియమించాలని, యంఆర్‌పియస్ తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యంఆర్‌పియస్ చీమకుర్తి పట్టణ ఉపాధ్యక్షులు యువ రాజు, ప్రేమకుమార్, యెహోషువ, చీమకుర్తి మండల నాయకులు కోటయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## కంభం సీఐగా జె.రామకోటయ్య బాధ్యతలు



కంభం, మేజర్‌న్యూస్: కంభం సీఐగా జె.రామకోటయ్య బుధవారం భాధ్యతలు చేపట్టారు. ఎన్నికల బదిలీల్లో భాగం గా ప్రస్తుతం కంభం సీఐగా పనిచేస్తున్న ఎం.రాజేష్ కుమార్ పల్నాడు జిల్లాకు బదిలీ అయ్యారు. దర్శి సీఐగా విధులు నిర్వహిస్తున్న జె.రామకోటయ్య కంభంకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని, శాంతిభద్రతల పట్ల ఎల్లప్పుడు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కంభం ఎస్ఐ పులి రాజేష్, సిబ్బంది, సీఐను కలసి శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళా సాధికారత లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలో వైసీపీ ప్రభుత్వం మహిళా సాధికారత లక్ష్యంగా పనిచేస్తూ మహిళల ఆర్థిక జీవనోపాధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు నియోజకవర్గ వైసీపి ఇంచార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. బుధవారం స్థానిక వెలుగు కార్యాలయం వద్ద ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన వైయస్ఆర్ ఆసరా నాలుగవ విడత నిధులకు సంబంధించి చెక్కులను డ్వాక్రా మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దద్దాల, పలువురు నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన ప్రతిఒక్క హామీని నెరవేర్చి మహిళల ఆర్థిక జీవనోపాధికి ఆసరా, చేయూత, అమ్మఒడి, జగనన్న పాలవెల్లువ, చేదోడు, కాపునేస్తం, ఓబీసీ నేస్తం వంటి పథకాలను ప్రవేశపెట్టి అమలుచేశారని అదేవిధంగా 124సార్లు నేరుగా మహిళల ఖాతాలకు రైతులకు నిధులు జమచేసి ఎటువంటి అవినీతి దళారీ వ్యవస్థ లేకుండా జవాబు దారీగా పారదర్శక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలో వైసీపీకి ప్రతిఒక్కరూ సహకరించి అండగా నిలబడి ఫ్యాను గుర్తుపై ఓటువేసి ఎమ్మెల్యేగా దద్దాల నారాయణ యాదవ్‌ను గెలిపించి రాష్ట్రంలో మరింత సంక్షేమం అభివృద్ధి పొందాలని దేశచరిత్రలో ఎన్నికల హామీలను నూరుశాతం అమలు చేసి సరికొత్త సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలుచేసిన ఘనత జగన్మోహనరెడ్డికే దక్కుతుందని అన్నారు. అనంతరం సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మండలానికి వచ్చిన డ్వాక్రా మహిళలకు వివిధ పథకాల ద్వారా వచ్చిన చెక్కులను దద్దాల నారాయణ, నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దద్దాల నారాయణయాదవ్, జిల్లా సహకార కేంద్రబ్యాంక్ చైర్మన్ వైయం ప్రసాదరెడ్డి, జడ్పీటిసిలు మేకల శ్రీనివాసులుయాదవ్, జి.తిరుపతిరెడ్డి, యం.కస్తూరి రెడ్డి, వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, భువనగిరి వెంకటయ్య, పాలకొల్లు వెంకటేశ్వర్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులు ముత్యాలనారాయణరెడ్డి, పలువురు మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, ఐకెపి కోఆర్డినేటర్ కళ్యాణ్, కాశయ్య, గ్రామైఖ్య సంఘం ప్రతినిధులు, డ్వాక్రా మహిళలు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపి ఇంచార్జి దద్దాలకు అపూర్వ ఘనస్వాగతం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: బుధవారం సిఎస్ పురం మండలానికి పరిచయ కార్యక్రమంలో భాగంగా ఇటీవల వైసీపి అధిష్ఠానం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆశీస్సులతో కనిగిరి నియోజకవర్గ వైసీపి ఇంచార్జిగా నియమితులైన డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్, నాయకులకు మండలకేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలో వైసీపి శ్రేణులు అపూర్వ ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక పామూరురోడ్డు నుండి ప్రధాన రహదారి గుండా బాణసంచా కాలుస్తూ పూలవర్షం కురిపిస్తూ దద్దాల నారాయణకు, నియోజకవర్గ నాయకులకు మండల వైసీపి నాయకుల ఆధ్వర్యంలో స్థానిక రెహమాన్ కళ్యాణమండపం వరకు ఘనస్వాగతం పలికారు. అనంతరం జడ్పీటిసి మేకల శ్రీనివాసులు యాదవ్ అధ్యక్షతన జరిగిన పరిచయ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి బడుగు బలహీనవర్గాలకు పెద్దపీట వేసి అధికంగా సామాజికంగా రాజకీయ రంగంలో ప్రాధాన్యత ఇచ్చి అన్నివిధాల అండగా నిలబడి ప్రోత్సహించి వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషిచేస్తున్నారని అందులో భాగంగా కనిగిరి నియోజకవర్గ ఇంచార్జిగా వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యావంతుడు, స్నేహశీలి, అన్నివర్గాల ప్రజలకు అండగా నిలబడే డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ను వైసీపి ఇంచార్జిగా ప్రకటించారని అందరం కులమత వర్గాలకు అతీతంగా కలిసికట్టుగా సమన్వయంతో సమిష్టికృషి చేసి దద్దాలకు సహకరించి రానున్న ఎన్నికల్లో శాసనసభ్యునిగా భారీమెజారిటీ సాధించి గెలిపించాలని సామాన్య కుటుంబం నుండి వచ్చి నియోజకవర్గ స్థాయిలో సేవాకార్యక్రమాలు నిర్వహించి అందరికీ అందుబాటులో ఉంటున్న డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ను ఆశీర్వదించి ముఖ్యమంత్రిగా జగన్మోహనరెడ్డి, ఎమ్మెల్యేగా దద్దాలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్, పిడిసిసి బ్యాంకు చైర్మన్ బన్నీ, జడ్పీటిసిలు గుంటక తిరుపతిరెడ్డి, మేకల శ్రీనివాసులు యాదవ్, యం.కస్తూరిరెడ్డి, ఓ కె రెడ్డి,ఎంపిపిలు జఫన్య, స్థానిక వైస్ యంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, పారిశ్రామికవేత్త ముత్యాల భారతి నారాయణరెడ్డి (సర్పంచ్), భైరవకోన చైర్మన్ సిద్దు రమణారెడ్డి వెంకటరెడ్డి బ్రదర్స్,కోఆప్షన్ పఠాన్ మహబూబ్, మండల జెసిఎస్ కన్వీనర్ బైరెడ్డితిరుపతిరెడ్డి, మండల వైసీపి అధ్యక్షుడు బి.వెంకటయ్య, జిల్లా కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వర్లరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాధాకృష్ణారెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, కటికాల వెంకటరత్నం, ఎంపిటిసిలు, సర్పంచులు, మండల నాయకులు పాలగుళ్ళ మల్లికార్జునరెడ్డి, మిరియం వెంకటేశ్వర్లు, పందిల్ల ఎల్లయ్య, మద్దిశెట్టి నరసింహ, పి.వెంగళరావు, డి.జయరెడ్డి, పాలగుళ్ల మోహనరెడ్డి, బసివి చంద్ర శేఖర్, చోడ రవిచంద్రరెడ్డి, యం.అబ్దేలయ్య, ప్రకాష్ రెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, ప్రవీణ్, ఆంథోనీ, బి.శ్రీనివాసులు, పులి మాల్యాద్రి బ్రదర్స్, జి.రంగారెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ బీజేపీ ఎన్నికల సన్నాహక సమావేశం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయానికి తీసుకోవలసిన నిర్ణయాలు, కమిటీలు ఎలా పనిచేయాలి అని క్లస్టర్ ఇంఛార్జిగా సన్నా రెడ్డి దయాకర్ రెడ్డి పార్టీ శ్రేణులకు సూచించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు పీవీ శివా రెడ్డి,జిల్లా ఇంఛార్జి రవి శంకర్, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె.వి.నారాయణ, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పూరీ శ్రీనివాసులు, జిల్లా ఓబిసి కార్య వర్గ సభ్యులు వీర చక్రం, నియోజక వర్గ కోకన్వీనర్ గుమ్మా రాముడు, రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యవర్గ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టేమల్ల పుల్లయ్య, గిద్దలూరు రూరల్ మండలం అధ్యక్షులు కే.తిరుపాల్ రెడ్డి, రా చర్ల మండలం అధ్యక్షులు ఎం.రాజ గోపాల్ రెడ్డి, జిల్లా బీజేవైఎం అధ్యక్షులు దామోదర్, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు



ఎంవి రమణ, జిల్లా ఓబిసి మహిళా మోర్చ విజయ లక్ష్మి, పట్టణ బీజేవైఎం అధ్యక్షులు అలపాటి సాయి చరణ్, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, జిల్లా ఓబిసి ఉపాధ్యక్షులు కే.ప్రవీణ్, జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి బాదుల్లా, జిల్లా ప్రచార కన్వీనర్ ఆర్.కాసులు, పట్టణ మైనార్టీ అధ్యక్షులు ఎస్.కె ఖాదర్ వలీ, నియోజక వర్గ ఎస్సీ మోర్చా ఇంఛార్జి బండారు జయ ప్రసాద్, నియోజక వర్గ సోషల్ మీడియా ఇంఛార్జి పోతులూరి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే టిక్కెట్ స్థానికులకే అవకాశం ఇవ్వాలి

## - ప్రవీణ్ కుమార్ రెడ్డి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో వైసిపి నాయకుడు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు మాజీ ఎంపీపీలు సర్పంచ్‌లు హాజరయ్యారు. సీఎం జగన్ గిద్దలూరు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిని స్థానికులకు కేటాయించకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక కార్యకర్తల మనోభావాలను దృష్టిలో సీఎం జగన్ కార్యకర్తలతో చర్చించిన తర్వాత అభ్యర్థిని ప్రకటించి ఉంటే ఎంతో ఆనందంగా ఉండేదని అన్నారు.ఇతర ప్రాంతాల అభ్యర్థులను గిద్దలూరుకు కేటాయించడం వల్ల పార్టీలోని కొంత కార్యకర్తలు పార్టీని వీడుతున్నారని అన్నారు. ఏది ఏమైనా సీఎం జగన్ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని ఆయన విజయానికి కృషి చేస్తామని అన్నారు. అలానే మనమందరం ఈ ప్రాంత వాసులమని ఏవైనా ఇబ్బందులు ఉంటే నా దృష్టికి తీసుకువస్తే సీఎం జగన్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. స్థానిక కార్యకర్తలకు, నాయకులకు తాను ఉన్నానని ఎప్పుడూ వారికి అందుబాటులో అండగా ఉంటానని కార్యకర్తలు ఆవేదన చెందవలసిన అవసరం లేదని పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. అవకాశముంటే సీఎం జగన్ మరో మారు ఆలోచించి అవకాశం ఉంటే గిద్దలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిని స్థానికులకే కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.



# నూతన అర్బన్ సిఐ సోమయ్యను కలిసిన గోన రంజిత్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు అర్బన్ నూతన సిఐ సోమయ్యని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి ఆయనను ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి నాయకుడు క్రిస్టియన్ మైనారిటీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు గోన రంజిత్ ఘనంగా శాలువాతో సత్కరించారు.



# జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2 శిబిరాన్ని ప్రారంభించిన వైస్ చైర్మన్ ఆర్ధి రామకృష్ణ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని కొటగడ్డ పట్టణ ప్రాథమిక ఆరోగ్య వైద్యశాల అవరనలో జగనన్న ఆరోగ్య సురక్ష ఫేస్ టూ ఉచిత వైద్య శిబిర కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గిద్దలూరు నగర పంచాయతీ వైస్ చైర్మన్ ఆర్ధి రామకృష్ణారావు హాజరై ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం సమాజ వికాసానికి మానవుని శారీరక మానసిక ఆరోగ్యమే మూలాధారం ప్రజారోగ్యం ప్రభుత్వ ధ్యేయం గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్యశాల వైద్యులు చిరునవ్వుతో ప్రజల నాడిపట్టి నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే దృఢ నిశ్చయంతో శ్రీకారం చుట్టిన అద్భుతమైన కార్యక్రమం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ వైస్ చైర్మన్ కాతా దీపిక, గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ వి.శ్రీనివాసరావు, కొటగడ్డ, నంద్యాల రోడ్డు పట్టణ ప్రాథమిక ఆరోగ్య వైద్యశాల వైద్యాధికారులు షేక్ షరీఫ్ భార్గవ్ రెడ్డి, వార్డు కౌన్సిలర్స్ కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన సిఐ రామకోటయ్యని కలిసిన అరుణ్ దీప్

కంభం, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో జరిగిన బదిలీలలో భాగముగా గుంటూరు జిల్లా నుంచి బదిలీపై వచ్చి బుధవారం ఉదయం కంభం సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన జె.రామ కోటయ్యను దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అరుణ్ దీప్ సర్కిల్ కార్యాలయంలో కలిసి బోకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. సిఐని కలిసిన వారిలో సంఘం నాయకులు కె.రామకృష్ణ, ఇతర సంఘం నాయకులు ఉన్నారు.



# మహా శివరాత్రి ఏర్పాట్ల పరిశీలన

## - మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి, మేజర్‌న్యూస్: మహా శివరాత్రి హిందువులకు పవిత్రమైన పండుగని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. బుధవారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో కొండపై వెలసిన శివాలయములో శివభక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ శివరాత్రి సందర్భంగా ఆలయములో శివ భక్తులు సౌకర్యార్థమై భక్తులకు దర్శనం చేసుకుని సమయంలో ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా ఉండేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు. కనిగిరి పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ కోటేశ్వరరావు, వర్క్ ఇన్స్పెక్టర్ షరీఫ్ ఉద్దీన్, సచివాలయం సిబ్బంది ప్రసాద్ రెడ్డి,వైసీపీ నాయకులు అరునోధర్, మన్సూర్, మల్లిఖార్జున పాల్గొన్నారు.



# నగర పంచాయతీ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వైసిపి నాయకులు

పొదిలి, మేజర్‌న్యూస్ : నగర పంచాయతీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్ రెడ్డిని బుధవారం నగర పంచాయతీ కార్యాలయంలో మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షులు ఆనికాళ్ళ ఈశ్వర్ రెడ్డి, వైకాపా మండల కన్వీనర్ దుగ్గంపూడి శ్రీనివాస్ రెడ్డి, మాదాలవారిపాలెం సచివాలయం కన్వీనర్ గుంటూరి నాగిరెడ్డి, గుంటూరి శ్రీనివాసరెడ్డి, గుంటూరి కోటిరెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ కు పూలమాలలు వేసి, శాలువాకప్పి వారు శుభాకాంక్షలు తెలియజేశారు.



# తాసిల్దారును మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

పొదిలి, మేజర్ న్యూస్ : పొదిలి మండల తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన మొహమ్మద్ జియాను బుధవారం ఎమ్మార్పీఎస్ నాయ కులు మర్యాదపూర్వం కలిశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మహమ్మద్ జియాకు ఎమ్మా ర్పీఎస్ పొదిలి మండలం అధ్యక్షులు బి సురేష్ మాదిగ, రవీంద్ర, కొండయ్య, మోసే, నాగేశ్వరావు తదితరులు పూలమాలవేసి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.



# వైసిపి కార్యాలయాన్ని ప్రారంభించిన ఇన్‌చార్జి దద్దాల

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గం వైసీపి కార్యాలయాన్ని వైసిపి ఇన్చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ బుధవారం ప్రారంభించారు. పూజ కార్యక్రమాలు అనంతరం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తనను వైసీపీ ఇన్చార్జిగా ప్రకటించడం జరిగిందని అన్నారు.నియోజకవర్గంలో కార్యకర్తలకు అందుబాటులో ఉండే విధంగా నూతన కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందని చెప్పారు. కార్యాలయంలో సీనియర్ నాయకులు అందరూ కలిసి పార్టీ కనిగిరి కొండపై వైసీపీ జండా ఎగరేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసిల సంఘం జిల్లా అధ్యక్షులు గుంటక తిరుపతిరెడ్డి పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, కనిగిరి, పిసిపల్లి ఎంపీపీలు దంతులూరి ప్రకాశం, జఫన్య, పి.సి.పల్లి, వెలిగండ్ల, హెచ్‌ఎమ్ పాడు మండల పార్టీ అధ్యక్షులు బొర్రా రెడ్డి, గజ్జల వెంకటరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, కనిగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, మున్సిపల్ వైస్ చైర్మన్లు పులి శాంతి, మాణిక్యరావు, వైసీపి నాయకులు ఒకేరెడ్డి, రామన తిరుపతిరెడ్డి, చెంచులు, కమతం రమణారెడ్డి, బీసీ నాయకులు కాశయ్య, బాలకోటయ్య, సింగిల్ విండో అధ్యక్షులు మోహన్ రెడ్డి, మూలె గోపాల్ రెడ్డి, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, కటికల వెంకటరత్నం, ఎంపీటీసీలు, గృహ సారధులు, సచివాలయ కన్వీనర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో డాక్టర్ గోన రంజిత్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరులో ఆదర్శ బీఈడీ కాలేజీ, పోరుమామిళ్ల రోడ్‌లో గ్రౌండ్‌లో మాగుంట వారిచే ఏర్పాటు చేసిన పీసీ ఎల్-ప్రకాశం క్రికెట్ లీగ్ బై మాగుంట టి10 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సెయింట్ పాల్ ఎడ్యుకేషనల్ ఇన్సిట్యూషన్ సెక్రటరీ, కౌన్సెలర్ జి. రంజిత్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లుపల్లి సర్పంచ్ వై.రాజశేఖర్ రెడ్డి, ఓబులాపురం సర్పంచ్ సుధాకర్ రెడ్డి, గడికోట ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, సచివాలయం కన్వీనర్ మాధవ్ రెడ్డి, వై.యస్.ఆర్.సి.పి నాయకులు తిరుపతి రెడ్డి, ఆదర్శ ఇన్సిట్యూషన్స్ ప్రిన్సిపాల్ అక్తర్ అలీ, తదితర నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



# కడియం మురళిని పరామర్శించిన కరణం వెంకటేష్

చీరాల రూరల్, మేజర్ న్యూస్: నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కరణం వెంకటేష్‌బాబు సాక్షి రిపోర్టర్ కడియం మురళిని పరామర్శించారు. కడియం మురళి నివాస గృహంలో బుధవారం ఆయన తండ్రి లక్ష్మణరావు దశదిన కర్మ నిర్వహించగా కరణం వెంకటేష్‌బాబు హాజరై లక్ష్మణరావు చిత్రపటానికి పూలమాల వేసి, పుష్పాంజలి ఘటించి, ఘన నివాళి అర్పించారు. అనంతరం కడియం మురళి మరియు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో గవిని శ్రీనివాసరావు, బొడ్డు సుబ్బారావు, కీర్తి వెంకట రావు, బత్తుల అనిల్, కంపా అరుణ్, బండికళ్ళ నరేష్ తదితర వైసీపీ నాయకులతో పాటు మీడియా ప్రతినిధులు, కడియం మురళి బంధుమిత్రులు పాల్గొన్నారు.



# లక్ష్మణరావుకు ఎంఎం కొండయ్య నివాళి

చీరాల, మేజర్‌న్యూస్: నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఎంఎం కొండయ్య సాక్షి రిపోర్టర్ కడియం మురళి తండ్రిగారు అయిన లక్ష్మణరావుకు



ఘన నివాళి అర్పించారు. స్థానిక కడియం మురళి నివాస గృహంలో బుధవారం లక్ష్మణరావు దశ దిన కర్మ నిర్వహించగా ఎంఎం కొండయ్య హాజరై లక్ష్మణరావు చిత్రపటానికి పూలమాల వేసి, పుష్పాంజలి ఘటించి, ఘన నివాళి అర్పించారు. అనంతరం కడియం మురళి మరియు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మాజీ సిబిఐ ఆఫీసర్ జేడీ లక్ష్మీనారాయణ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మాజీ సిబిఐ ఆఫీసర్ జే డీ లక్ష్మీనారాయణ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని జై భారత్ నేషనల్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆకురాతి వెంకట అశ్విని అన్నారు. బుధవారం ప్రకాశం భవనం ఆవరణలో జై భారత్ నేషనల్ పార్టీ మేనిఫెస్టోను దళిత సంఘాల నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ సిబిఐ ఆఫీసర్ జేడి లక్ష్మీనారాయణ పెట్టిన పార్టీని ప్రజలు ఆదరించాలని, నిస్వార్థంగా, నిజాయితీగా ఉద్యోగంలో ఎక్కడ రాజీ లేకుండా, పనిచేసిన జేడీ లక్ష్మీనారాయణ ఆశయాలను ప్రతి ఒక్కరు ముందు తీసుకెళ్లాలని ఆమె అన్నారు. అదేవిధంగా జై భారత్ నేషనల్ పార్టీ వారు తీసుకోబోయే మేనిఫెస్టోలోని అంశాలను అందరికీ తెలియజేశారు. దానికంటే ముందు ప్రకాశం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. త్వరలోనే మా పార్టీ అధ్యక్షులు జేడీ లక్ష్మీనారాయణ జిల్లాల పర్యటన ఉంటుందని, పర్యటనలను కూడా విజయవంతం చేయాలని, జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషల్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆనంద్ మాదిగ, మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుజన్ మాదిగ, సాంత్వన సేవా సమితి అధ్యక్షులు జయకుమార్, ఎంఆర్పిఎస్ నాయకులు విజయరాజ్, ఎడ్వర్డ్, మహిళా నాయకురాలు హల్లెలూయ తదితరులు పాల్గొన్నారు.

# నూతన నగర కమిషనర్‌ను కలిసిన జనసేన కార్పొరేటర్ మలగా రమేష్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఇటీవల ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన జస్వంత్‌రావును బుధవారం 38వ డివిజన్ జనసేన పార్టీ కార్పొరేటర్ మలగా రమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన ఛాంబర్‌లో కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం పలు విషయాలపై చర్చించుకున్నారు. ప్రధానంగా 38వ డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, చేయాల్సిన అభివృద్ధి పనులను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.

# బీసీ సంక్షేమ సంఘం జిల్లా వైద్య విభాగం అధ్యక్షునిగా సుభాని ప్రమాణ స్వీకారం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : బీసీ సంక్షేమ సంఘం జిల్లా వైద్య విభాగం అధ్యక్షునిగా ఎన్.ఎం సుభాని ప్రమాణ స్వీకారం అట్టహాసంగా జరిగింది. బుధవారం ఒంగోలు గోపాలనగరంలో గల శ్రీ గోపాలకృష్ణ కల్యాణ మండపంలో ప్రకాశం జిల్లా బీసీ సంఘం సమావేశం జరిగింది. ఈ



సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కేసర శంకర్రావు చేతులు మీదుగా నియామక పత్రం అందుకొని అందుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం అభివృద్ధికి పాటుపడతానని, సంఘం అభివృద్ధి కొరకు 24 గంటలు అందుబాటులో ఉంటానని అన్నారు. సంఘ సభ్యులకు రాయితీలపై వైద్య ఖర్చులు వైద్య పరీక్షలు అందేలా కృషి చేస్తానని, అలాగే సంఘ బలోపేతానికి సంఘం రాజకీయంగా అధికారం చేపట్టేందుకు తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు, రాష్ట్ర కోఆర్డినేటర్ గోనుగుంట్ల బ్రహ్మానంద శర్మ, జిల్లా అధ్యక్షులు బలగాని ఆంజనేయులు, జిల్లా మహిళా అధ్యక్షులు కె.వి శేషమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ నాగరాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.కె అజీజ్, జిల్లా ఉపాధ్యక్షులు డి. పుల్లయ్య, ఏ. రామయ్య, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నర్సింగ్ విద్యార్థులు వివిధ ఆసుపత్రుల ప్రతినిధులు వైద్యులు శుభా నేను సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

## - ఉప రవాణా కమిషనర్ ఆర్. సుశీల

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రహదారి భద్రతా మాసోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఉప రవాణా కమిషనర్ ఆర్. సుశీల సూచించారు. ఫిబ్రవరి 19 తేదీ వరకు జరిగే కార్యక్రమాల్లో భాగంగా బుధవారం ఆమె ఛాంబర్‌లో రోడ్డు భద్రత వారోత్సవాలపై చర్చించారు. ప్రధానంగా రైజ్, పేస్ కళాశాలల సమీపంలో రోడ్డు ప్రమాదాల నివారణకు సర్వీస్ రోడ్డు, మార్కింగ్స్, స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని, రహదారి భద్రతా నియామాల మీద విద్యార్థులకు అవగాహన సదస్సు లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వారానికి రెండు మూరు సార్లు పోలీస్, ట్రాన్స్పోర్ట్ అధికారులచే



జాయింట్ ఎన్ఫోర్స్మెంట్ చేసిన యడల ఆక్సిడెంట్ గణనీయంగా తగ్గించవచ్చిని అభిప్రాయపడ్డారు. జిల్లాలోని హైవేల సమీపంలో గ్రామాల ప్రజలతోటి రహదారి ప్రమాదాల వాటి నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి వారిలో చైతన్యం నింపాలని చర్చించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఆర్టీవో బి. అమర్ నాయక్, మోటార్ వాహన తనిఖీ అధికారులు, మోటార్ వాహన తనిఖీ అధికారులు ఏ. కిరణ్ ప్రభాకర్, కె. రామచంద్రరావు, ఎల్. సురేంద్ర ప్రసాద్, ఎం. జగధీష్, పి. రవి కుమార్, కె. జయ ప్రకాష్, కె. రవి నాయక్, రవాణా శాఖ ఆఫీసర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అద్దంకిలో ఘనంగా రమాబాయి జయంతి వేడుకలు

అద్దంకి, మేజర్ న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సతీమణి రమాబాయి 126వ జయంతి వేడుకలు అద్దంకి పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. బంగ్లా రోడ్డు నందుగల అంబేద్కర్ విగ్రహం వద్ద ఆంధ్ర ప్రదేశ్ ఎస్సీ ఎస్టీ బీసీ అండ్ మైనారిటీస్ ఐక్యవేదిక



ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో కులమతాలకు అతీతంగా ప్రజాసంఘాలు పాల్గొని రమాబాయి చిత్రపటానికి నివాళులర్పించారు. ఐక్యవేదిక అధ్యక్షులు జ్యోతి రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ రమాబాయి ఆదర్శ మహిళ అని ఆమె త్యాగం వలనే అంబేద్కర్ గొప్ప చదువులు చదివి భారత రాజ్యాంగాన్ని వ్రాశారని అన్నారు. ఆమెకు జన్మించిన ఐదుగురు సంతానంలో నలుగురు బిడ్డలు సరైన ఆహారం, వైద్యం లేక మరణించినప్పటికీ ఆమె ఎక్కడా చలించకుండా కొండంత దుఃఖాన్ని కడుపులో పెట్టుకొని కుటుంబాన్ని నడిపిందని, అంబేద్కర్ ను ప్రపంచ మేధావిగా నిలబెట్టిన మహా సాధ్వి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చెన్నుపల్లి నాగేశ్వరరావు, విశ్రాంత ఆర్జెడి దేవ పాలన, జ్యోతి చంద్రమౌళి, అద్దంకి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు, అన్నమనేని వెంకట్రావు, చెన్నుపాటి రామాంజనేయులు, బాబురావు, రాధాకృష్ణమూర్తి, జోసెఫ్, హనుమంతరావు, ప్రభాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# 9న గుర్రం జాషువా కాంస్య విగ్రహ ఆవిష్కరణ

ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఈనెల 9వ తేదీ ఒంగోలులో గుర్రం జాషువా సాహిత్య సాంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యంలో జాషువా కాంస్య విగ్రహా విష్కరణ జరుగుతుందని మండల ఎంఆర్పిఎస్ కన్వీనర్ రావినూతల ఏసుబాబు బుధవారం ఒక ప్రకటనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఉసురుపాడు బ్రహ్మయ్య మాదిగ, మంత్రులు అధికారులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, అభిమానులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

# క్షతగాత్రులకు స్వచ్ఛంద సహాయం అందించాలి

అద్దంకి, మేజర్‌న్యూస్: రహదారి ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులకు నిస్వార్థ మరియు స్వచ్ఛందంగా సహాయం అందించాలని మోటారు వాహనాల తనిఖీ అధికారిణి ప్రసన్న కుమారి అన్నారు. 35వ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం నందు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవీఐ అధికారిణి ప్రసన్న కుమారి మాట్లాడుతూ ప్రమాదం జరిగిన గంటలోపు కాలాన్ని బంగారపు



ఘడియలుగా పిలుస్తారన్నారు. ప్రమాదంలో గాయపడిన వారిని పెద్ద మనసుతో సహాయం చేయడం ద్వారా వారి ప్రాణాలను నిలబెట్టవచ్చున్నారు. ప్రమాదాలలో గాయపడిన వారికి మోటారు వాహనాల చట్టంలోని పలు సెక్షన్ల ద్వారా చట్టబద్ధమైన రక్షణ కల్పించబడుతుందన్నారు. అనంతరం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ శరత్ కుమార్, డాక్టర్ వెంకట కిరణ్, డాక్టర్ ప్రదీప్ కుమార్, రేడియాలజిస్ట్ టి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పేస్‌లో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ స్కిల్, యాటిట్యూడ్ డెవలప్‌మెంట్‌పై అవగాహన





టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కాలేజిలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ స్కిల్, యాటిట్యూడ్, బివిహేయర్ డెవలప్‌మెంట్‌పై తృతీయ సంవత్సర మెకానికల్ విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నీట్ వరంగల్ ప్రొఫెసర్ గుజ్జుల రాఘవేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇతర వ్యాపారవేత్తల అనుభవం నుంచి నేర్చుకొనుట, ప్రముఖ వ్యాపారవేత్తలు తమ ప్రాజెక్టులను ఎలా ప్రారంభించారో తెలుసుకొనుట, వ్యవస్థాపకులుగా మారడానికి కావల్సిన సానుకూల దృక్పధం ఎలా పెంపొందించుకోవాలి, మంచి వ్యాపార వేత్తలుగా రాణించాలంటే వ్యాపార ఆలోచన, అడ్డంకులను అధిగమించడానికి మీపై మా నమ్మకాన్ని ఎలా పెంపొందించుకోవాలో వివరించారు. ఈ సదస్సులో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సందేహాలను తీర్చారన్నారు. ఈ సందర్భంగా సెక్రటరీ, కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉద్యోగం కోసం కష్టపడకుండా, ఎంటర్‌ప్రెన్యూర్‌లుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.జివికె మూర్తి, ఏఓ యం.రమణబాబు, డీన్ ఆఫ్ స్టూడెంట్స్ ఎఫైర్స్ డా.ఆర్.వీరాంజనేయులు, డీన్ ఐసిఎస్ఆర్ డా.మల్లిఖార్జునాచారి, మెకానికల్ విభాగాధిపతి డా.జి.కొండయ్య, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా సాయి కృష్ణ

దర్శి, మేజర్‌న్యూస్: జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కొప్పుల సాయి కృష్ణని నియమిస్తూ అధిష్టానం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. కొప్పుల సాయి కృష్ణకి జిల్లా జనరల్ సెక్రెటరీగా పదవి ఇవ్వడం మన నియోజవర్గం గుర్తించి కొప్పుల సాయి కృష్ణకి పదవి ఇచ్చినందుకు దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి



పుట్లూరు కొండారెడ్డి, దర్శి మండల అధ్యక్షులు కర్ణ పుల్లారెడ్డి ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు సిరిమల్లె పాల్, బీసీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు వల్లెపు శంకర్, ముండ్లమూరు ఎస్సీ సెల్ అధ్యక్షులు దాసరి ప్రభుదాసు, సోషల్ మీడియా చైర్మన్ దాసరి రాము తదితరులు సాయి కృష్ణ అభినందిస్తూ, ఇలాంటి పదవులు మరెన్నో అందుకోవాలని కోరుతూ నియోజకవర్గాన్ని రాష్ట్రస్థాయిలో గుర్తించినందుకు ధన్యవాదములు తెలిపారు. సాయి కృష్ణ మాట్లాడుతూ నాకు ఈ పదవి ఇచ్చినందుకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లక్కరాజు రామారావు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివాజీ, గౌస్, ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదా సుధాకర్ రెడ్డి, ఏఐసిసీ సెక్రెటరీ సిరివెళ్లి ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

# పది విద్యార్థులకు విద్యాసామాగ్రి బహుకరణ

చీరాల, మేజర్ న్యూస్: పూరా మస్తాన్‌రావు–శివరాజకుమారి ఛారిటబుల్ ట్రస్టుచే పదో తరగతి విద్యార్థులకు విద్యా సామాగ్రిని బహుకరించారు. స్థానిక పేరాల ఆంధ్రరత్న పురపాలక ఉన్నత పాఠశాలలో బుధవారం పూరా మస్తాన్‌రావు పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేశారు.



ఈ సందర్భంగా పూరా మస్తాన్ రావు మాట్లాడుతూ 40 పాఠశాలల్లో 2,500 మంది విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందజే శామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బి సాల్మన్‌రాజు, డీఆర్‌డీవో విశ్రాంత శాస్త్రవేత్త అందె మురళి వరప్రసాద్, నారాయణ, రాజేంద్ర ప్రసాద్, పవని భానుచంద్ర మూర్తి మాస్టార్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని టిఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ బోటనీ ఆధ్వర్యంలో రైతు సాధికార సంస్థ సహకారంతో ప్రకృతి వ్యవసాయం పై అవగాహన సదస్సు జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏపిసిఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ డి మాలకొండయ్య, సిబ్బంది సునీత, ధనమ్మ, వంశీ, రైతులు మాధవ్, రాజా ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో



కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ ఎం రవి కుమార్ అధ్యక్షతన జరిగినది. కళాశాలలోని బోటనీ విద్యార్థులకు డీ.పి.ఎం. ఆర్గానిక్ ఫార్మింగ్ లో అనేక సస్యరక్షణ మెలకువల గురించి, ప్రకృతి ఆహారం వినియోగం వల్ల ఉపయోగాల గురించి మరియు ప్రకృతి ఆహారం పండించడంలో ఎలాంటి రసాయన ఎరువులు వాడకుండా, సస్యరక్షణ చర్యలు ఏ విధంగా చేపట్టాలి -అనే విషయాలను కూలం కుషంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఇన్చార్జ్, డాక్టర్ తిరుపతి స్వామి, ఎం బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సీఎం లక్ష్యం

### - కమిషనర్ కె.వి. కృష్ణారెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో జరుగుతున్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఆంధ్రప్రదేశ్ ని సంపూర్ణ రోగ రహిత రాష్ట్రంగా నిలపాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి సంకల్పం అని కందుకూరు మున్సిపాలిటీ కమిషనర్ కె వి కృష్ణారెడ్డి అన్నారు. 3వ సచివాలయం నల్లమిల్లి వారి తోట నందు జరిగినది జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం కు అధ్యక్షత వహించి మాట్లాడుతూ సకాలంలో రోగులకు మెరు



గైన వైద్యం అందిస్తున్నారు అని అన్నారు. జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమం ప్రారంభం అవుతుంది కాబట్టి సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు, సిబ్బంది అనారోగ్యం వల్ల బాధపడే ప్రతి ఒక్కరికి వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి సలుపుతున్నది అందరూ బాధ్యత వహించి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ చంద్రమోహన్, మున్సిపల్ డి ఈ రమేష్, ఎ.ఈ లోకేష్ , కృష్ణ బలిజ కార్పోరేషన్ డైరెక్టర్ ప్రతినిధి పాశం కొండయ్య, సచివాలయం కన్వీనర్లు చీమకుర్తి కృష్ణారెడ్డి, కందుకూరి శ్రీనివాస దీక్షితులు, క్రిస్టియన్ విభాగం జిల్లా జనరల్ సెక్రటరీ గోపనబోయిన నర్సయ్య, ఎఎడీ మాజీ అధ్యక్షుడు గేరాచిరంజీవి, మున్సిపల్ సిబ్బంది కార్తికేయ, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనకవరం పిఎసిఎస్ అధ్యక్షులుగా తల్లపనేని సుధాకర్ రావు

పంగులూరు, మేజర్ న్యూస్: రైతులందరి సహకారంతో సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని జనకవరం పిఎసిఎస్ నూతన అధ్యక్షులు తల్లపనేని సుధాకర్ రావు అన్నారు. జనకవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన పాలకవర్గం బుధవారం రాత్రి బాధ్యతలు స్వీకరించింది. సొసైటీ





అధ్యక్షులుగా తలపనేని సుధాకర్ రావు, సభ్యులుగా కట్టా నాగేశ్వరరావు, బొల్లా పోలయ్య లు పాలకవర్గంలో ఉన్నారు. వీరికి సొసైటీ సీఈవో నాగబోయిన లక్ష్మీదేవి పాలకవర్గ బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ స్వయంపు హనుమంతరావు, పార్టీ గ్రామ అధ్యక్షులు బాచిన ఆంజనేయులు, పార్టీ నాయకులు గుడిపూడి రామారావు, సొసైటీ మాజీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు నాగ బోయిన తిరుపతయ్య, ముప్పలనేని శ్రీనివాసరావు, తలపనేని శ్రీనివాసరావు, బాచిన చంద్రరావు,మండల పరిషత్ కో ఆప్షన్ నెంబరు, పెంట్యాల రాంబాబు, రాయిని శ్రీనివాసరావు, వైయస్సార్ యూత్ నాయకులు రావూరి శ్రీనివాసరావు, బాచిన వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నంగిలో 'మన ఊరు - మన తెలుగుదేశం'

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అన్నంగి గ్రామంలో మన ఊరు మన తెలుగుదేశం కార్యక్రమము మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యాక్రమంలో ఆయన మాట్లాడుతూ రేపు జరగబోవు ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం ఏ విధంగా ముందుకు పోవాలో అని గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులతో, కార్యకర్తలతో, అభిమానులతో చర్చించారు. రేపు జరగబోవు ఎన్నికల్లో అందర్నీ కలుపుకొని పోయి తెలుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. అన్నంగి గ్రామంలో తెలుగుదేశం పార్టీ



అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు జరిగిన మంచి గురించి అందరికి వివరించారు. తదుపరి బాబు షూరిటీ -భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. మహిళా శక్తి, అన్నదాత, ప్రత్యేక బిసి రక్షణ చట్టం, తల్లికి వందనం పథకాల గురించి, పెన్షన్ వివిధ కారణాలు వలన అందుకోలేని వృద్దులకు తెలుగుదేశం పార్టీ వస్తుంది అప్పుడు మూడు నెలలకి ఒకెసారి ఇచ్చే ప్రణాళిక తయారు చేసుకున్నామని తెలిపారు. ఇల్లు లేని ప్రతి పేదవారికి రెండు సెంట్లు స్థలం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటాము. నాసిరకం మద్యం అమ్ముతూ ప్రజల ఆరోగ్యాలతో ఈ ప్రభుత్వం ఆడుతున్న వికృత క్రీడ, ఆరోగ్యశ్రీ 25 లక్షలకి పెంచాము అని భజన చేస్తున్న వీరికి అన్ని ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ నిలివేసిన సంగతి కూడా తెలియజేయాలి. గ్రామంలో ప్రధాన సమస్యలు గురించి చర్చించటం జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు నారిపెద్ది అనిల్, యూనిట్ మండవ గోపి చంద్, చింతల శ్రీనివాసరావు, అన్నా బత్తిన శ్రీనివాసరావు, నారా సురేష్ ,రాయపాటి రమేష్, నల్లమోతు బాబు, మాదాల లక్ష్మీనారాయణ, బిసి నాయకుడు సురేష్, కొండమూరి వెంకటేశ్వర్లు, బసవయ్య, గ్రామస్థులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయోధ్య బయలు దేరిన బిజెపి నాయకులు

దర్శి, మేజర్‌న్యూస్: దరిశి నియోజక౯వర్గం నుంచి అయోధ్యకు బి.జె.పి నాయకులు, కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. శ్రీరామ భక్తులు దర్శి పొదిలి రోడ్డులోని దద్దాలమ్మ గుడి దగ్గర నుంచి గుంటూరు రైల్వే స్టేషన్ దగ్గరకు



బస్సులో వెళ్లారు. అపై రాష్ట్ర బిజెపి పార్టీ నియమించిన రైలులో అయోధ్యకు చేరుతారు. ఈ కార్యక్రమంలో దరిశి అసెంబ్లీ కన్వీనర్ మాడపాకుల శ్రీనివాసులు, కో కన్వీనర్ తిండి నారాయణరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఉపాధ్యక్షుడు బచ్చు నరసింహారావు,అచ్యుత శరత్ రూరల్ మండలాధ్యక్షుడు కాకర్ల నాగసాయి, బచ్చు అనిల్, దర్శి పట్టణ రూరల్ కార్యకర్తలు శ్రీరాం భక్తులు పాల్గొన్నారు.

## నూతన తాసిల్దార్‌గా సుజాత బాధ్యతలు

దొనకొండ, మేజర్‌న్యూస్: మండల నూతన తాసిల్దారుగా కే.సుజాత బుధవారం బాధ్యతలు స్వీకరించారు బాపట్ల జిల్లా మార్టూరు తాసిల్దారిగా పనిచేస్తు ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు దొనకొండకు బదిలీ అయ్యారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన తాసిల్దార్ ఎం.సువర్ణ పల్నాడు జిల్లా కోసూరు బదిలీపై వెళ్లారు.



## సమద్ర తీరం వద్ద గుర్తు తెలియన మృత దేహం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: వాడరేవు సముద్ర తీరం వద్ద గుర్తు తెలియని మృత దేహం లభ్యమైందని సమాచారమందిందని రూరల్ సీఐ సత్యనారాయణ అన్నారు. మండలంలోని వాడరేవు గ్రామ సమీపంలోని దత్తాత్రేయ రొయ్యల ఫ్యాక్టరీ వద్ద బుధవారం గుర్తు తెలియని పురుషుని మృత దేహం వుందని సమాచారం మేరకు సంఘటనా స్థలాన్ని సీఐ సత్యనారాయణ పరిశీలించారు. గుర్తు తెలియని వ్యక్తి వయస్సు సుమారు 65 సంవత్సరాలు ఉంటుందని, రెండు రోజుల క్రితం సముద్రంలో కొట్టుకు పోయి, ఈ రోజు సముద్ర తీరానికి చేరుకున్నట్లు అభిప్రాయ పడుతున్నామన్నారు. ఆత్మహత్య చేసుకుని



ఉండవచ్చుననే అనుమానం వ్యక్తం చేస్తున్నామని, కుడి కన్ను మీద రక్త గాయాలు ఉన్నాయని, చేపలు పీకినట్లు ఉందని సీఐ వెల్లడించారు. మృతుడు శరీరంపై బులుగు రంగు చెక్కా, నలుపు రంగు ఫ్యాంట్, నలుపు రంగు స్పోర్ట్స్ షూ ఉన్నాయని పూర్తి వివరాలు తెలియాల్సిన ఉందని సీఐ వెల్లడించారు. ఈ మేరకు మృత దేహాన్ని శవ పరీక్ష నిమిత్తం ఏరియా హాస్పటల్‌కు తరలించి, వివరాల కోసం దర్యాప్తు చేపడుతున్నామని సీఐ సత్యనారాయణ, ఎస్సై శివ కుమార్‌తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది విలేకర్లకు వెల్లడించారు.

## గోలి నరసమ్మ ను పరామర్శించిన హనిమిరెడ్డి సోదరుడు

అద్దంకి, మేజర్ న్యూస్: మండలంలోని చక్రాయపాలెం గ్రామానికి చెందిన గోలి నరసమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుంది. విషయం తెలుసుకున్న వైఎస్ ఆర్సిపి అద్దంకి నియోజకవర్గం



ఇంచార్జ్ పానెం హనిమిరెడ్డి సోదరులు శ్రీనివాసరెడ్డి బుధవారం ఉదయం ఆమె స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఆర్థిక సహాయం అందజేశారు. పరామర్శించిన వారిలో శ్రీనివాసరెడ్డి తో పాటు వైకాపా మండల పార్టీ అధ్యక్షులు గుజ్జుల జగన్మోహన్ రెడ్డి చక్రాయపాలెం సర్పంచ్ గోగులమూడి నగేష్ ఉప సర్పంచ్ బొల్లా బ్రహ్మయ్య యర్ర చౌదరి బాబు ఉన్నారు.

## ప్రజా సంక్షేమమే వైకాపా ధ్యేయం

### - రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్న నేత జగనన్న

### - జగనన్న, శివన్న గెలవడం ఖాయం : వెంకాయమ్మ

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో వైకాపా మరో మారు జండా ఎగుర వేయబోతుందని జడ్‌పి ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. నగర



పంచాయతీ లోని 10వ వార్డులో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా భావించి రాష్ట్రం లో వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలను జగనన్న ఏర్పాటు చేశారని అన్నారు. ఇంచార్జి బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు వ్యవస్థలు అన్నిటిని నాశనం చేసారన్నారు. చంద్రబాబు సి.యం.గా ఉన్నప్పుడు 108వాహనాలను మూలన పడేస్తా జగనన్నా ప్రతి మండలానికి రెండు అంబులెన్సులను ఏర్పాటు చేశారని అన్నారు. కార్యక్రమంకు ముందుగా వైకాపా నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

## శ్రీవివేకాలో ఘనంగా ఫేర్‌వెల్ డే వేడుకలు

కందుకూరు, మేజర్‌న్యూస్: బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల ఆధ్వర్యంలోని పట్టణంలో ఉన్న శ్రీ వివేకా డిగ్రీ కళాశాలలో ఫేర్‌వెల్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా బిఆర్ ఆక్స్ ఫర్డ్





విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు ,కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కర రావు, బి.నరేంద్ర బాబు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించి భవిష్యత్తు లో ఉన్నత స్థాయి కి చేరి తల్లిదండ్రులు అశయాలకి అనుగుణంగా నడుచుకోవాలని విద్యార్థినీ,విద్యార్థులకి వారి విలువైన సలహాలు,సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, మహేష్,వెంకటరావు, వేణుగోపాల్ రెడ్డి, మోహన్ రావు, కృష్ణ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఏపిలో గ్రామీణ యువత ఉపాధి పెంపు చర్యలేవి?

## పార్లమెంట్‌లో ఒంగోలు ఎంపి మాగుంట ప్రశ్న

**సూర్యప్రతినిధి, ఒంగోలు**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామీణ యువత ఉపాధి పెంపుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల యువకులకు నైపుణ్యాలపై అవగాహన కల్పన, వాటి పెంపుదల చర్యలు, తద్వారా వారి ప్రాతాలలోనే ఉపాది అవకాశాల వృద్ధి చేసుకొనుటకు ప్రభుత్వం పథకాల, కార్యక్రమాల గురించి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత శాఖ సహాయక మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ వివరణ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల యువకుల ఉపాధి పెంపుదలకు కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత శాఖ 'స్కిల్ ఇండియా మిషన్' అమలు చేయుచున్నదని, దీని క్రింద 'ప్రధాన్ మంత్రి కౌశల్ వికాస్ యోజన పథకం' ద్వారా తక్కువ సమయంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. 'జన్ శిక్షన్ సంస్థాన్ పథకం' కింద ముఖ్యంగా స్త్రీలు, ఎస్.సి., యస్.టి. ఓ.బి.సి. మరియు మైనారిటీ నిరక్షరాస్యులకు, కొత్తవారికి పనికిరాని స్థాయివారికి వృత్తి నైపుణ్యాలు నేర్పించబడునని, 'జాతీయ పని నేర్పు అభివృద్ధి పథకం' క్రింద శిక్షణ సమయంలో ఆర్థిక సహాయం అందించడం మరియు 'కార్మికుల శిక్షణ పథకం' క్రింద పారిశ్రామిక శిక్షణా సంస్థల ద్వారా స్వయం ఉపాధికి యువతకు దీర్ఘకాల శిక్షణ ఇవ్వడంతో పాటు పలు కార్యక్రమాలను కూడా కేంద్రం అమలుచేయుచున్నదని తెలిపారు. అవగాహనా సదస్సులు, రేడియో, దూరదర్శన్ తదితర అన్ని మాధ్యమాల ద్వారా పథకాల గురించి గ్రామీణ యువతకు తెలియజేయబడుచున్నదని, 2020-21 నుండి 2022-23 వరకు 96.67 లక్షల అభ్యర్ధులు శిక్షణ పొంది ఉపాది అవకాశాలు మెరుగుపరచుకున్నారని కేంద్ర మంత్రి తెలియజేశారు.



ఢిల్లీలోని నూతన పార్లమెంట్ భవనంలో లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాతో ఏర్పాటు చేసిన ఫోటోషూట్ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్టిమేట్స్ కమిటీ చైర్మన్ డాక్టర్ సంజయ్ జైస్వాల్, కమిటీ సభ్యులు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఇతర కమిటీ సభ్యులు.



# జగన్‌కు రోజులు దగ్గరపడ్డాయి

### ఓటు రూపంలో అరాచక వైసీపి పాలనను గద్దె దించాలి

### 3వ డివిజన్‌లో 'జనం కోసం జనార్ధన్'కు విశేష స్పందన



ఒంగోలు, మేజర్‌న్యూస్: జగన్‌కు రోజులు దగ్గర పడ్డాయి, ఓటు రూపంలో ఆరాచక వైసీపి పాలనను గద్దె దించాలని మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ ప్రజలకు పిలుపునిచ్చారు. జనం కోసం జనార్ధన్, బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమాన్ని బుధవారం రాత్రి ఒంగోలు నగరంలోని 3వ డివిజన్‌లో పర్యటించారు. ఇంటింటికి పర్యటించి కరపత్రాలను అందజేశారు. టిడిపి గెలుపుతోనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం సాధ్యమన్నారు. ఓటు రూపంలో వైసీపి అరాచక పాలనను గద్దె దించాలని ప్రజలకు సూచించారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు మళ్లీ సీఎం కావాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు అత్యవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మంత్రి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, కామేపల్లి శ్రీనివాసరావు, బండారు మదన్, రాష్ట్ర మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ హనీఫ్ ఖాన్, 3వ డివిజన్ అధ్యక్షులు పటాన్ ముహమ్మద్ ఖాన్, కోమటినేని పద్మావతి, షైక్ అభిషేక్,షైక్ కరీముల్లా, కొక్కిలగడ్డ లక్ష్మి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పేద బ్రాహ్మణుడు వెంకటసుబ్బయ్య కుటుంబంపై అక్రమ కేసులను ఎత్తివేయాలి

## - కలెక్టర్‌కు ప్రజా సంఘాలు విన్నపం

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన పేద బ్రాహ్మణుడు పంచాంగునుల వెంకటసుబ్బయ్య ఆయన కుటుంబంపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని బుధవారం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ను ప్రజా సంఘాలు ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ఎఫ్, తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సంఘాలు కలిసి డిమాండ్ చేశారు. గత మూడు నెలలుగా పేద బ్రాహ్మణుడు భూముల వ్యవహారంలో కనిగిరి పట్టణానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు గోనుగుంట్ల పవన్ కుమార్ మరి కొంతమంది తమ పెద్దల ద్వారా సంక్రమించిన భూమిని అన్యాయంగా సంబంధం లేని వ్యక్తుల ద్వారా నకిలీ రిజిస్ట్రేషన్ చేయించుకొని భూమి యజమానుడైన వెంకటసుబ్బయ్య ఆయన కుమార్తె పద్మజ అల్లుడు జనార్ధన్ మరి కొంతమందిపై కనిగిరి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి అరెస్టు చేస్తామని పోలీసులు బెదిరిస్తున్న విషయాన్ని జిల్లా కలెక్టర్ కు వివరించడం జరిగిందన్నారు. కలెక్టర్ దినేష్ కుమార్ స్పందిస్తూ ఏఎస్పీతో మాట్లాడి వెంకటసుబ్బయ్య కుటుంబానికి న్యాయం చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు.



జిల్లా రిజిస్టర్ ఉపేంద్ర రావును కలిసి అక్రమంగా కనిగిరి రిజిస్టర్ కార్యాలయంలో సర్వే నెంబర్ 311/సిలో 0:43 సెంట్లు భూమినీకు హక్కుదారులు కాకుండా ఆర్యవైశ్య కులాలకు చెందిన వ్యాపారులు అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆరిజిస్ట్రేషన్ రద్దు చేయాలని ఫిర్యాదు చేసినట్లు కూడా తెలిపారు. వీరి వెంట రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మాజీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కుసుమ కుమారి, ప్రజా హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాల మల్లికార్జున రావు, జిల్లా ఎమ్మెస్ఎఫ్ అధ్యక్షులు తొరటి ఆనంద్ మాదిగ, పలు ప్రజా సంఘాల నాయకులు, బ్రాహ్మణ సంఘాల నాయకులు, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాంగ పండిత తృతీయ సర్వ సభ్య సమావేశం

వేటపాలెం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ దేవాంగ పండిత పురోహిత అర్చక పరిషత్ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయితీ ఆమోదగిరిపట్నం శ్రీ సాయిబాబా కళ్యాణ మండపంలో జరిగిన తృతీయ సర్వసభ్య సమావేశంలో అధ్యక్షులు చల్లా రామారావు



ఆధ్వర్యంలో దేవాంగ ప్రముఖులు చేతుల మీదుగా పురోహిత సార్వభౌమ అర్చక ప్రవర చల్లా లక్ష్మణరావు రచించిన శ్రీ భైరవ పూజా విధానం, శ్రీ సతీదేవి ద్వీపంచాయతన పూజా విధానం పుస్తకములు ఆవిష్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా దేవాంగ సంఘం అధ్యక్ష కార్యదర్శులు, కుర్మా రాహుల్జి, యారాశు అరుణ్ బాబు, చీరాల దేవల మనుబ్రహ్మ దేవాంగ సంఘం అధ్యక్షులు వొలుకుల మోహన్ రావు, కార్యదర్శి చల్లా విజయ్, రాష్ట్ర మీడియా విభాగం ప్రధాన కార్యదర్శి గుత్తి త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కరపత్రంలా రాష్ట్ర బడ్జెట్

## - సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన ప్రవేశపెట్టిన ఓ టాన్ అకౌంట్ బడ్జెట్ ఎన్నికల కరపత్రంలా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ విమర్శించారు. బుధవారం పత్రికా ప్రకటన ద్వారా బడ్జెట్‌పై ధ్వజమెత్తారు. మోదీ బడ్జెట్ విషయంలో అనుసరించిన విధానాన్నే జగన్ కూడా అనుసరించారు. అన్నీ తప్పుడు లెక్కలే. గణాంకాలేవీ నమ్మదగ్గగా లేవు. సుపరిపాలన ఆంధ్ర, సామర్థ్య ఆంధ్ర, మన మహిళా మహారాణుల ఆంధ్ర, సంపన్న ఆంధ్ర, సంక్షేమ ఆంధ్ర, భూభద్ర ఆంధ్ర, అన్నపూర్ణ ఆంధ్ర అని ఏడు ఆంధ్రలను చెప్పుకోవడం సిగ్గుగా లేదా...? అన్నారు. జీడీపీలో మన పరిస్థితి 16వ స్థానం. దాన్ని కూడా తప్పుగా చెప్పారు. తలసరి ఆదాయం శూన్యం. మన ర్యాంక్ 17వ స్థానంలో ఉంది. దీన్ని ఎందుకు ప్రస్తావించలేదు. చెప్పినవన్నీ కాకిలెక్కలే ఆంధ్రాలో ఎన్నడూలేనంతగా అరాచక పరిపాలన నెలకొన్నది. ఉద్యోగులకు 1వ తేదీన జీతాలు ఇచ్చే పరిస్థితి ఉందా? ఆదాయ, వ్యయాలకు పొంతన ఉందా? నవరత్నాలు గొప్పగా చెప్పారు. పోలవరం ఎన్నాళ్లకు కదులుతుందో చెప్పలేం. ఉత్తరాంధ్ర, రాయలసీమలకు బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీలు గాల్లో కలిసిపోయాయి. ఈ సీఎం తన ఐదేళ్లపాలనలో మోదీకి మోకరిల్లడం తప్ప ఒక్క విభజన సమస్యనైనా పరిష్కరించారా..? ఇలాంటి చెత్త బడ్జెట్ ఏనాడూ చూడలేదన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు దిశానిర్దేశం చూపాల్సిన బడ్జెట్ కేవలం వైసీపీ ఎన్నికల కరపత్రం మాదిరిగా ఉందన్నారు. జిల్లాలో ఒక్క ప్రాజెక్టుకు నిధులు లేవు, విద్యనుగురించి గొప్పలు చెబుతున్న ప్రభుత్వం ప్రకాశం యూనివర్సిటీ, ట్రిబుల్ ఐటీ గురించి ఊసేలేదు. జిల్లా ప్రజలు అత్యంత ఆశగా ఎదురు చూస్తున్న పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్ పై జిల్లా ప్రజల ముఖాలపై దుమ్ము కొట్టారు. దొనకొండ పారిశ్రామిక క్యారీడార్ ప్రస్తావనేలేదు. మొత్తంగా జిల్లాకు మొండి చూపించారని ఎంఎల్ నారాయణ విమర్శించారు.

# నిరాశపర్చిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్

## - సిపిఎం జిల్లా కార్యవర్శివర్గ సభ్యులు జీవీ కొండారెడ్డి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓ టాన్ అకౌంట్ బడ్జెట్‌లో ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంత వర ప్రసాదిని అయినా వెలుగొండ ప్రాజెక్టు కనీసంమొదటి దశ పూర్తి చేయడానికి, నిర్వాసితులకు నిర్వాసితులకు పునరావాస ప్యాకేజీ చెల్లించడానికి సరిపడా సరిపడా నిధులు కేటాయించకపోవడం అన్యాయం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీవి కొండారెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై బుధవారం పత్రికా ప్రకటన ద్వారా విమర్శించారు. యూనివర్సిటీకి కూడా నిధులు ఇవ్వలేదు, నిర్మాణంలో ఉన్న టిడ్కో ఇల్లు, మున్సిపల్ పట్టణాల మంచినీటి పథకాలను పూర్తి చేయడానికి కేటాయింపులు లేవు. దొనకొండ పారిశ్రామిక అభివృద్ధి గురించి పట్టించుకోకపోవడం లేదు. వేసవి వస్తున్నందున గ్రామీణ నీటి సరఫరాకు నిధులు పెంచలేదు. దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు కేటాయింపులు లేవు. జిల్లా అభివృద్ధిని విస్మరించారన్నారు. ఉద్యోగులు ఉద్యోగులు, పెన్షనర్లు, కార్మికుల పిఆర్సి, ఆర్థిక బకాయిల విడుదల, డీఏ ఇవ్వడం గురించి కనీస ప్రస్తావన లేదు. వ్యవసాయ, పారిశ్రామిక అభివృద్ధిపై కేటాయింపులు లేవని కొండా రెడ్డి విమర్శించారు.

# ఉగ్ర పుట్టినరోజు వేడుకలను విజయవంతం చేయాలి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలో తెలుగుదేశం పార్టీ ఆఫీసులో కనిగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి 51వ జన్మదిన సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య అన్నారు. 9 గంటల 30 నిమిషాలకు సర్వమత ప్రార్థనలు జరపబడును. తదుపరి కేక్ కటింగ్ చేయబడును. మండల పరిధిలోని 23 పంచాయతీల గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్ యూనిట్ ఇంచార్జ్, బూత్ ఇంచార్జ్, మండల పార్టీ, జిల్లా పార్టీ, రాష్ట్ర పార్టీ అనుబంధ సంఘాల నాయకులు తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేశారు.



# ప్రకాశం బాలోత్సవం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## - మీడియాతో బాలోత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు పాటిబండ్ల ఆనందరావు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఫిబ్రవరి 9, 10 తేదీలలో పివిఆర్ గ్రౌండ్ ఆవరణలో రెండు రోజులు పాటు విద్యార్థులకు 50 రకాల అకాడమిక్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ పిల్లల కార్యక్రమాన్ని పెద్దలు జయప్రదం చేయాలని కోరారు. బాలోత్సవాల కమిటీ రాష్ట్ర కన్వీనర్ రామరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ఈ




బాలోత్సవాల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి విశేషమైన ఆదరణ లభిస్తుందని తెలిపారు. విద్యార్థులకు చదువులతో పాటు మనోవికాసానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రముఖ లాయర్ రోటరీ క్లబ్ ఆఫ్ ఒంగోలు సెంట్రల్ నాయకులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఒంగోలు నగరంలో ఈ రకమైన కార్యక్రమం జరగటం శుభసూచకం అన్నారు. నగరంలోని విద్యావేత్తలు, అభివృద్ధి కాముకులు, ప్రముఖులు ఈ కార్యక్రమం జయప్రదానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మోజి శ్రీనివాసరావు, కార్యదర్శి డి. వీరాంజనేయులు, ట్రెజరర్ ఎస్. రవి, కె సుబ్రహ్మణ్యా చారి, కార్యదర్శి వి.బాలకోటయ్య, హరిబాబు, బాలోత్సవం కమిటీ సభ్యులు దామ శ్రీనివాసులు, సిహెచ్ వినోద్, కెఎఫ్ బాబు పాల్గొన్నారు.

# గుర్రం జాషువా కాంస్య విగ్రహ మహోత్సవ కరపత్రం ఆవిష్కరణ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: గుర్రం జాషువా సాహిత్య సాంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యంలో కవి కోకిల, విశ్వ నరుడు, జాషువా కాంస్య విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం, జాషువా సాహిత్య విజయభేరి కరపత్రం చీమకుర్తి మండలం



పులికొండ గ్రామంలో ఆవిష్కరించడం జరిగింది. ఈనెల 9వ తేదీన ఒంగోలు జాషువా ప్రాంగణం నందు కార్యక్రమం జరుగునని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుర్రం జాషువా సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ పాల్గొంటారని తెలిపారు. కరపత్రం ఆవిష్కరణలో బక్క రాజు, జంద్రాజుపల్లి బాలరాజు మాదిగ, పాటిబండ్ల కిషోర్, బక్క మరియదాస్, మున్నంగి సుధాకర్, అత్యాల చిన్న యేసు మాదిగ, మున్నంగి సంతోష్, సాల్మన్, పాటిబండ్ల చిన్న తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదం లో వ్యక్తి మృతి



ముండ్లమూరు మేజర్ న్యూస్ :మండలం లోని పసుపుగల్లు వద్ద ఎదురు ఎదురుగా బైక్ లు డీ కొన్న సంఘటన లో ఒకరు మృతి చెందారు.సంత మాగులరు మండలం కు చెందిన హనుమంతరావు మృతి చెందారు.పోలీసులు దీని దీనిపై విచారణ చేపట్టారు.

# రెవెన్యూ పనుల కోసం బ్రోకర్లను ఆశ్రయించవద్దు



దర్శి మేజర్ న్యూస్: దర్శి తాసిల్దార్ కార్యాలయంలో ప్రజలు తమ తమ పనుల కోసం బ్రోకర్లను ఆశ్రయించి ఇబ్బందులు పడవద్దని నూతనంగా బాధ్యతలు చేపట్టిన దర్శి తాసిల్దార్ జి. సుజాత అన్నారు. బుధవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ ఎవరైనా నేరుగా తన వద్దకు వచ్చి పని చేయించుకుని వెళ్లవచ్చని చెప్పారు. పనులను సాగదీయడం రేపు ఎల్లుండి అంటూ తిప్పుకోవడం జరగదని చెప్పారు. సాధ్యమైనంతవరకు నిర్దేశించిన సమయం లోపే పనులు పూర్తి చేస్తామని అన్నారు. వీఆర్వోలు కిందిస్థాయి అధికారులు కూడా ప్రజలను తిప్పుకోకుండా వెంటనే పనులు చేసి పంపాలని ఆదేశించారు.

# రోడ్డు ప్రమాదంలో ఒక్కరికి తీవ్ర గాయాలు

దొనకొండ, మేజర్‌న్యూస్: రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని పెద్దన్నపాలెం గ్రామ సమీపంలో బుధవారం రాత్రి జరిగింది. అందిన వివరాల మేరకు వెంకటాపురం గ్రామానికి చెందిన సిహెచ్ నాసరయ్య (23) పనుల నిమిత్తం పెద్దన్నపాలెం గ్రామానికి వచ్చి తిరిగి ద్విచక్ర వాహనంపై స్వగృహానికి వెళ్లే సమయంలో టిప్పర్ లారీ ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి సమాచారం అందుకున్న కురిచేడు 108 సిబ్బంది షేక్ మహబూబ్ బాషా, షేక్అమిద్ వలి సంఘటన స్థలానికి చేరుకొని ప్రథమ చికిత్స అందించి వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.